RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాల్లో
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో
అనుభవం ఉన్న వారు
నియోజకవర్గ, జిల్లా విలేకరులు కావలెను
స్థానిక వార్తల సేకరణ
ఫోటోలు, వీడియోలు సేకరించగల వారు
రచనా నైపుణ్యం కలిగి ఉండాలి
ప్రజలతో మమేకం కాలిగిన వారు అధిక ప్రాధాన్యం
ఆసక్తగల వారు వెంటనే సంప్రదించండి
మిగితా వివరాల కోసం
9391832673

RNI NO. TELTEL/2014/61071

జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :186 | శుక్రవారం అక్టోబర్ 30, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8 | వెల-5



ఎల్‌నినో పడగ.. మార్చినాటికి భారత్‌లో 55వేల మరణాలు..!

- సూపర్ ఎల్‌నినోతో ప్రపంచానికి పెను ముప్పు.
- ప్రపంచవ్యాప్తంగా 3.73 లక్షల అదనపు మరణాల అంచనా.
- భారత్‌లో మార్చి నాటికి 55 వేల మరణాల ప్రమాదం.
- మార్చిలోనే అత్యధిక మరణాలు సంభవించే అవకాశం.
- నైజీరియాలో 56 వేలు, ఇండోనేషియాలో 29 వేల మరణాల అంచనా.
- 2027లోనూ ఎల్‌నినో ప్రభావం కొనసాగే అవకాశం.

ప్రపంచంపై ఎల్‌నినో పడగవిప్పింది. దాంతో ఒకచోట కరవు, ఇంకోచోట వరదలు, తుపానుల వంటి విపత్తులు విరుచుకుపడుతున్నాయి. పెరుగుతోన్న ఉష్ణోగ్రతల కారణంగా వాతావరణ నిపుణులు దీనిని సూపర్ ఎల్‌నినో అని పిలుస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎల్‌నినో హీట్ మోర్టాలిటీ ట్రాకర్ విడుదల చేసిన గణాంకాలు మరింత భయాందోళన కలిగిస్తున్నాయి. ఈ అసాధారణ వాతావరణ మార్పు వల్ల సాధారణంగా వేసవిలో సంభవించే మరణాల కన్నా ప్రపంచవ్యాప్తంగా అదనంగా 3,73,000 మంది ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని, రానున్న ఆరు నెలల్లో ఈ మరణాలు సంభవించే అవకాశం ఉందని అంచనా వేసింది.

గ్లోబల్ సౌత్ దేశాల్లో విపరీతమైన వడగాలులు, వేడి సంబంధిత మరణాలు ఎక్కువగా ఉండొచ్చని మోర్టాలిటీ ట్రాకర్ నివేదిక హెచ్చరించింది. భారత్‌పై కూడా ఎల్‌నినో ప్రభావం గట్టిగానే ఉంటుందని, అక్టోబర్ నుంచి మార్చి మధ్యలో 55వేల మరణాలు సంభవించే అవకాశం ఉందని అంచనా వేసింది. అత్యధిక మరణాలు మార్చి నెలలోనే నమోదు కావొచ్చని వెల్లడించింది. నైజీరియాలో 56వేలు, ఇండోనేషియాలో 29వేలు, బ్రెజిల్‌లో 19వేల చొప్పున మరణాలు ఉండొచ్చని పేర్కొంది. 1950 తర్వాత ఈసారే అత్యంత బలమైన ఎల్‌నినో ఏర్పడిందని, దీని ప్రభావం 2027లోనూ కొనసాగుతుందని ఇప్పటికే ప్రపంచ వాతావరణ సంస్థ హెచ్చరించింది.

బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

ఎల్‌నినో ప్రభావంతో ప్రాణనష్టాన్ని అంచనా వేయడానికి క్లైమేట్ ఇంపాక్ట్ ల్యాబ్ ఈ మోర్టాలిటీ ట్రాకర్‌ను రూపొందించింది. "తీవ్రమైన వేడి ప్రభావాలను ముందుగానే గుర్తించడం ఉన్నంతలో మంచి విషయం. దీనివల్ల ప్రజలకు ఎక్కువ ప్రమాదం ఎక్కడ ఉందో గుర్తించి, ప్రాణనష్టం జరగకముందే నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది" అని ఈ ల్యాబ్ సహ వ్యవస్థాపకుడు మైఖెల్ గ్రీన్‌స్టోన్ అభిప్రాయం వ్యక్తంచేశారు. అభివృద్ధి చెందుతున్న, వెనకబడిన దేశాలను గ్లోబల్ సౌత్ (+శ్రీశీఝశ్రీ ూశీబ్ష్ట్ర)గా చెప్తుంటారు. ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలో ఈ దేశాలు ఎక్కువగా ఉంటాయి. తలసరి ఆదాయం అంతంతమాత్రంగా ఉండటం, పేదరికం, మౌలిక సదుపాయాల లేమితో పాటు ప్రధానంగా వ్యవసాయంపైనే ఈ దేశాలు



లాఠీలకు భయపడొద్దు

'రామ్‌లీలా మార్చ్'పై వెనక్కి తగ్గని రాహుల్



2లో..

కెప్టెన్ స్మిత్ మచ్చర్‌కు యూఏఈ అత్యున్నత పౌర పురస్కారం



2లో..

ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లకుండా లక్షిత వర్గాలకే వినియోగించాలి
అర్హులందరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందాలి
ఆవాసాల్లో మౌలిక సదుపాయాలు..
గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవల విస్తరణ
అధికారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ దిశానిర్దేశం



'సర్' ప్రక్రియ దేశంలో అలజడి సృష్టించింది:

- కాంగ్రెస్ శ్రేణులను దిల్లీకి తీసుకెళ్తాం.
- 'సర్' ప్రక్రియతో దేశంలో అలజడి.
- భాజపాపై ఓటు చోరీ ఆరోపణలు.
- నవంబర్ 1 ర్యాలీకి ఆటంకాలంటూ విమర్శ.
- ఎల్‌నినోపై అఖిలపక్షంలో చర్చ.



2లో..

అధికారుల అప్రమత్తతతోనే ప్రాణనష్టం తగ్గింది

-చంద్రబాబు



అర్వబ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సీఎం ఏరియల్ సర్వే

2లో..

అర్వబ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సీఎం ఏరియల్ సర్వే.

ప్రాథమిక అంచనా ప్రకారం రూ.4,600 కోట్లకు పైగా నష్టం.

- విద్యుత్ పునరుద్ధరణకు తెలంగాణ నుంచి వెయ్యి మంది సిబ్బంది కోరాం.
- ఎల్లుండిలోగా ప్రతి ఇంటికీ విద్యుత్ సరఫరా చేస్తాం.
- దెబ్బతిన్న కొబ్బరి చెట్టుకు రూ.1,500 సాయం.
- బాధిత కుటుంబాలకు 25 కిలోల బియ్యం పంపిణీ.

"పానీ" పేరుతో జలమండలి ప్రత్యేక యాప్..

ఆవిష్కరించిన మంత్రి పొన్నం



2లో..

ఏపీ సీఎం చంద్రబాబును అభినందిస్తున్నా: కేటీఆర్

- ఏపీలో కరవు లేదు.. చంద్రబాబు ముందు చూపే కారణం: కేటీఆర్.
- నీళ్లు ఎత్తిపోసుకోవడంతో క్రాప్‌హాలిడేలు లేవు.
- చంద్రబాబు ముందుచూపును అభినందించిన కేటీఆర్.



2లో..

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శుక్రవారం అక్టోబర్ 30, 2026

సంపాదకీయం

మతాల్లోకి నినాదాల చొరబాటు అప్పుడే!



రాజకీయాలలో నినాదాలు ఎప్పటినించో ఉన్నాయి. 'స్వేచ్ఛా, సమానత్వం, సౌభ్రాతృత్వం' అనే నినాదాలు ఫ్రెంచి విప్లవంలో వినవచ్చాయి. 'సకల దేశాల కార్మికులారా ఏకంకండి!' అన్నది కమ్యూనిస్టుల రాజకీయ నినాదం. మతాలకి నినాదాలంటూ లేవు, చరిత్రలో ఎంత వెతికినా! వాటిల్లో ఉండేవి సూక్తులూ, బోధనలూ వంటివి మాత్రమే. వాటిని నినాదాలు అనడం కుదరదు. కానీ, ఓట్ల రాజకీయాలు వచ్చాక, కొన్ని పార్టీలు మత నినాదాలను సృష్టించి, పెద్ద ఎత్తున ఓట్లను లాగడానికి ప్రయత్నిస్తున్నాయి. ఒక రాజకీయ పార్టీ భావజాలమూ, విధానాలూ ఎంత దుర్మార్గమైనవి అయినా, ఆ పార్టీకి లేదా ఆ పార్టీ నాయకత్వాన ఉండే కూటమికి, ఎక్కువ సీట్లు వస్తే, ఆ పార్టీకి చట్టపరంగా ఆమోదముద్ర (లెజిటిమసీ) దొరికినట్టే! ఆ ఆమోదముద్రని పొందడానికి, ఆ పార్టీలు ఇచ్చే మత నినాదాలు కొన్ని సూటిగానూ, కొన్ని నర్మగర్భంగానూ ఉంటాయి. ముందు మెజారిటీ మత ఓట్ల కోసం చేసే నినాదాలు కొన్ని:

"జై శ్రీరామ్/ హర హర మహాదేవ్/ గో మాతాకీ జై/ హిందుస్థాన్‌లో ఉండాలంటే, వందేమాతరం అనాల్సిందే/ గర్వంగా చెప్పండి మేము హిందువులం అని/ ఇప్పటికి ఈ దెబ్బ కాయ్, కాశీ--మధురాలున్నాయి బకాయి/ ముల్లాలను నరికినప్పుడు, వాళ్లు రామా! రామా! అని అరిచి గీపెడతారు!/ హిందువులం విడిపోతే అంతమైపోతాం/ (ముస్లిం--) చొరబాటుదారులు లేని భారత్/ ముస్లింల శ్మశానం ఉంటే, హిందువుల శ్మశానమూ ఉండాలి?"

మరి, ముస్లిం రాజకీయ సంస్థలు మతోన్మాద నినాదాలు ఇవ్వవా-- అంటే, ఇస్తాయి. కానీ, వాటిల్లో ఎక్కువ భాగం, ఇతర మతాల వారిమీద దాడిలా కాకుండా, మైనారిటీలు ఆత్మరక్షణ కోసం చేసే ప్రయత్నాలుగానే కనిపిస్తాయి. అన్ని ఇతర మతాల దేవుళ్ల కంటే, తమ దేవుడే గొప్పవాడు అనీ; తమ దేవుణ్ని దూషిస్తే, దేహంనించి తలని వేరుచేయడం ఒక్కటే సరైన శిక్ష అనీ-- ఇలా తమ దేవుణ్నీ, మతాన్నీ కీర్తించుకునేవే!

ఇప్పటికి రికార్డయిన ఒకే ఒక మైనారిటీ మతోన్మాద నినాదం మాత్రం 2022 మే 25న కేరళలో వినిపించింది. అలెప్పీలో రెండు ముస్లిం రాజకీయ సంస్థలు నడిపిన ఊరేగింపులో, 10 ఏళ్ల పిల్లవాణ్ని, ఒక వ్యక్తి భుజాలమీద కూర్చోబెట్టుకుని, వాడి చేత హిందువుల్నీ, క్రైస్తవుల్నీ ఉద్దేశించి, పలికించిన నినాదం ఇలా ఉంది: "హిందువులు తమ అంతిమ సంస్కారాల కోసం బియ్యాన్ని (పిండాన్ని) సిద్ధం చేసుకోవాలి, క్రైస్తవులు తమ అంతిమ సంస్కారాల కోసం సాంబ్రాణిని సిద్ధం చేసుకోవాలి. మీరు మర్యాదగా బతికితే మా భూమిలో ఉండొచ్చు. లేకపోతే మాకు ఆజాదీ ఎలా తీసుకోవాలో తెలుసు. మర్యాదగా బతకండి, మర్యాదగా బతకండి, మర్యాదగా బతకండి!"

ఈ రకపు మతపరమైన నినాదాలు, ఏ మతానికి చెందిన రాజకీయ సంస్థలు చేసినా, వాటి ఉద్దేశం: నిజమైన సమస్యల నించి దృష్టి మళ్లించడం! నిరుద్యోగం, ధరల పెరుగుదల, పేదరికం, అవినీతి వంటి నిజమైన సమస్యలపై చర్చ జరగకుండా ఓటర్ల దృష్టిని మళ్లించడానికి ఈ నినాదాలు ఉపయోగపడతాయి. మతపరమైన ఉద్రేకాల్ని వర్గ స్పృహ లేని ప్రజల్లో రగిలిస్తాయి. శ్రామిక వర్గ రాజకీయాల బదులు, మత గుర్తింపు రాజకీయాల్ని ముందుకు తెచ్చి, ప్రజల్లో చీలికలు తెస్తాయి. తమ మతానికి చెందిన ప్రజలకు తామే రక్షకులమనే భ్రమను కలిగించడానికి మతతత్వ పార్టీలు ఇటువంటి నినాదాలను ఆశ్రయిస్తాయి. పైగా ఇవి ఎన్నికల సమయంలో తక్షణ ప్రభావాన్ని చూపుతాయి, ఓట్ల రూపంలో.

ఓట్లు ఎందుకు? అధికారంలోకి రావడానికి! వచ్చాక వీళ్లు చేసే పరిపాలన ఎవరికి మేలు చేస్తుంది? లాభాలూ, కౌళ్లూ, వడ్డీలూ, వర్తక కమీషన్లూ వంటి దోపిడీ ఆదాయాల మీద బతికే వర్గాలకు. ఆ వర్గాలలో ఉండేది ఎవరు? అన్ని మతాలకీ చెందిన పరిశ్రమల యజమానులూ, భూస్వాములూ, వర్తకులూనూ! వీళ్ల ప్రయోజనాల కోసమే రాజకీయ పార్టీలు పనిచేస్తాయి. ఈనాడు, మతతత్వ రాజకీయాలు నడుపుతున్న పార్టీలకి పితృసమానులు, 120 ఏళ్ల కిందట మతం పేరుతో రెండు రాజకీయ సంస్థల్ని ఏర్పరిచారు. ఈ సంస్థల గురించిన చరిత్ర పుస్తకాలు చాలానే ఉన్నాయి. వాటినించీ కొన్ని వివరాలు:

1) 1906లో మొదలైన 'ఆలిండియా ముస్లిం లీగ్'. దీన్ని స్థాపించినవాళ్లు-- ముస్లిం భూస్వాములూ, బ్రిటిష్ ఇండియాలో పనిచేసి రిటైరైన ఉన్నతాధికారులూ, పెద్దస్థాయి వర్తకులూ, ఉన్నత విద్యావంతులూనూ. వారిలో కొందరి పేర్లు: నవాబ్ ఖ్వాజా సలీముల్లా, సర్ సుల్తాన్ మొహమ్మద్ షా, నవాబ్ మొహ్సిన్--ఉల్--ముల్క్, సర్ ఆడమ్‌జీ పీర్‌భాయ్, హాజీ సాబూ సిద్దిక్. మొఘలుల తర్వాత వచ్చిన బ్రిటిష్ పాలనలో, తమ భూముల్నీ, వ్యాపారాల్నీ, ఉద్యోగాలలో వాటాలనూ కాపాడుకోవడం కోసం ఏర్పడ్డ సంస్థ ఇది. వీళ్లకి ప్రధాన పోటీదారులు హిందూమతానికి చెందిన భూస్వాములూ, పరిశ్రమాధిపతులూ, వర్తకులూ, ఉన్నత విద్యావంతులూనూ!

2) 1909 నించీ, వేరువేరు ప్రాంతాలలో కొన్ని శాఖలుగా ఏర్పడి, 1915 నాటికి దేశవ్యాప్తంగా ఏర్పడ్డ 'హిందూ మహాసభ'. దీన్ని స్థాపించినవాళ్లు: హిందూ మతానికి చెందిన జమీందార్లూ, బ్యాంకర్లూ, పరిశ్రమాధిపతులూ, వర్తకులూ, ఉన్నత విద్యావంతులూనూ. వారిలో కొందరి పేర్లు: మహారాజా సర్ మణీంద్ర చంద్ర నంది, రాజా రాంపాల్ సింగ్, మహారాజా సర్ రామేశ్వర్ సింగ్, రాజా నరేంద్రనాథ్, రాయ్ బహదూర్, లాలా లాల్‌చంద్.

మనం ముఖ్యంగా గమనించవలిసింది ఏమిటంటే-- మత నినాదాల ముసుగులో, అప్పుడైనా, ఇప్పుడైనా, ఈ మత రాజకీయ సంస్థల ధ్యేయం అధికారంలోకి రావడమే. అవసరమైతే, వాళ్ల మధ్య ఉన్న వివాదాలను పక్కనబెట్టి, అధికారాన్ని పంచుకుంటారు కూడా! 1940--1945కి మధ్య, శత్రుమత సోదర సంస్థలైన ముస్లిం లీగూ, హిందూ మహాసభా, అప్పటి బ్రిటిష్ ఇండియాలో, కనీసం 3 పెద్ద ప్రాంతాలలో, సంకీర్ణ ప్రభుత్వాల్ని ఏర్పాటు చేసుకున్నాయి. దీన్ని బట్టి అర్థమయ్యేదేమిటంటే, పరస్పరం పోటీపడే పెట్టుబడిదారీ వర్గ సంస్థలే అయినప్పటికీ, అవి కొన్ని సమయాల్లో 'గోడల్లో ఇటుకల్లా' కలిసిపోతాయి. ఇలాంటి పరిస్థితినే, మార్క్సు ఇలా వర్ణిస్తాడు: "తమ మధ్య జరిగే పోటీలో ఒకరిపై ఒకరికి ఎంతమాత్రం సదభిప్రాయం లేనప్పటికీ, మొత్తం శ్రామిక వర్గానికి వ్యతిరేకంగా నిలబడేటప్పుడు మాత్రం పెట్టుబడిదారులంతా ఒక నిజమైన 'ఫ్రీమేసన్ కూటమి' (పరస్పరం సహకరించుకునే రహస్య సోదర సంఘం) లాగా ఏకమవుతారని చెప్పడానికి మన దగ్గర గణితశాస్త్రపరమైన స్పష్టమైన నిరూపణ ఉంది." ('కాపిటల్'--3, చాప్టర్--10)

ఇంతకీ అప్పుడైనా, ఇప్పుడైనా, వాళ్లు చేసిన, చేసే ఘనకార్యం ఏమిటి? శ్రామిక ప్రజల నించీ లాగిన అదనపు విలువని కౌళ్లూ, లాభాలూ, వర్తక కమీషన్లూ, వడ్డీలూ-- అనే ఆదాయాల రూపాల్లో పంచుకోవడం.

వీళ్ల గురించి 'సయ్యద్ అలీ జవాద్ జైదీ' అనే కవి, శ్రామికవర్గపు భావజాల గ్రహింపుతో చక్కటి ప్రాసతో ఉర్దూలో ఇలా రాశాడు: "ముస్లిం లీగ్ అయినా, హిందూ మహాసభ అయినా, ఈ రెండూ పెట్టుబడిదారుల చేతుల్లో బానిసలే. శ్రామికుడి నోటికాడి కూడును లాక్కొని, ఆకలిని దాచడానికి వీళ్లు మతం పేరిట రాజకీయం చేస్తారు. కేవలం తమ రాజకీయ స్వార్థం కోసం, కుర్చీలాట కోసం ఒకే దేశంలో కలిసి బతికే అన్నదమ్ముల్లాంటి హిందూ--ముస్లింలను విడదీసి కొట్లాటలు పెడతారు. వీళ్లు నడిపే ఈ ద్వేషపూరితమైన దుకాణాలలో ('నఫ్రత్ కే దుకాన్') బలైపోయేదీ, నడిరోడ్డుపై చిందేదీ ఎప్పుడూ పేదవాడి, శ్రామికుడి రక్తమే."

ఎడిటర్ చైతన్య

"పానీ" పేరుతో జలమండలి ప్రత్యేక యాప్..

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: నీటి దుర్వినియోగాన్ని అరికట్టేందుకు హైదరాబాద్ జలమండలి ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా " పానీ" యాప్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. నీటి దుర్వినియోగాన్ని అరికట్టాలనే ఉద్దేశంతో ఈ యాప్‌ను రూపొందించినట్లు చెప్పారు. జల మండలి సిబ్బంది ద్వారా అన్ని ప్రాంతాల్లో పర్యవేక్షణ సాధ్యం కాదని, అందుకే ప్రజలను కూడా భాగస్వామ్యం చేస్తున్నట్టు చెప్పారు. 'పానీ' యాప్ ద్వారా ప్రతి పౌరుడు 'సేవ్ వాటర్ వలంటీర్'గా నమోదు చేసుకునే అవకాశం కల్పించినట్టు తెలిపారు.నీటి దుర్వినియోగంపై ఫిర్యాదు చేసే వలంటీర్లు కూడా జలసంరక్షణ చేసినట్లేనన్నారు. సమాజం బాగుండాలనుకునే ప్రతి వ్యక్తి నీటి దుర్వినియోగాన్ని అరికట్టాలని సూచించారు. హైదరాబాద్‌లో భారీ వర్షాలు పడినప్పుడు ఎవరూ జల సంరక్షణ చేయట్లేదని, భూగర్భ జలాలు పెంచుకునే అవసరం, బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రతి ఇల్లు, అపార్ట్‌మెంట్‌లో ఇంకుడుగుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఫైన్‌లు వేసి ప్రజలను వేధించాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని, నీటి పొదుపుపై అవగాహన కల్పించడమే ముఖ్యమని మంత్రి పొన్నం స్పష్టం చేశారు. జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, పలువురు ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

'సర్' ప్రక్రియ దేశంలో అలజడి సృష్టించింది: మహేశ్‌కుమార్ గౌడ్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణ నుంచి కాంగ్రెస్ శ్రేణులను దిల్లీకి తీసుకెళ్తామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'సర్' ప్రక్రియ దేశంలో అలజడి సృష్టించిందని ఆరోపించారు. ప్రజలు మేల్కొన్నారు కాబట్టే భాజపాకు వణుకు పుట్టిందన్నారు.

"దిల్లీలో జరిగిన ర్యాలీలో దేశవ్యాప్తంగా వచ్చిన ప్రజలను చూశాం. విధ్వంసం సృష్టిస్తున్న భాజపా పాలనకు ప్రజలు చరమగీతం పాడాలనుకుంటున్నారు. ఓటు చోరీ ద్వారా భాజపా మళ్లీ పాలనలోకి రావాలనుకుంటోంది. నవంబర్ 1న జరగబోయే ర్యాలీకి ఆ పార్టీ ఆటంకం కలిగించాలనుకుంటోంది. ఎల్‌నినోపై అఖిలపక్షం సమావేశంలో అందరి సలహాలు, సూచనలు తీసుకున్నాం." అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.

కేటీఆర్‌పై చేసిన వ్యాఖ్యలకు



చింతిస్తున్నా: కొండా సురేఖ

వరంగల్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పై గతంలో తాను చేసిన వ్యక్తిగత వ్యాఖ్యలు ఉద్దేశపూర్వకంగా చేసినవి కావని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొండా సురేఖ అన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్టు చేశారు. అప్పటి రాజకీయ పరిస్థితుల కారణంగా ప్రతిపక్షాన్ని విమర్శించే క్రమంలో తానలా మాట్లాడానన్నారు. నిరాధారమైన ఆ వ్యాఖ్యలు చేసి ఉండకూడదన్నారు. కేటీఆర్, కుటుంబసభ్యులను బాధ పెట్టాలని.. వారి ప్రతిష్ఠకు భంగం కలిగించాలనే దురుద్దేశం తనకు లేదన్నారు. తన



వ్యాఖ్యలతో కేటీఆర్, ఆయన కుటుంబసభ్యులను నొప్పించి ఉంటే చింతిస్తున్నానని పేర్కొన్నారు. తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నానని కొండా సురేఖ అన్నారు.

అర్నబ్ ఎఫెక్ట్.. ఇళ్లలోకి చేరిన వరద

గండేపల్లి: గత రెండు రోజులుగా కురుస్తున్న అర్నబ్ తుపాన్ కారణంగా జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయి. ఎగువ ప్రాంతాల నుంచి వరద చేరడంతో గండేపల్లి మండలం జెడ్రాగంపేటలోని వీధులు, ఇళ్లు నీటి మునిగాయి. నీలాద్రిరావుపేటమ్మయ్య చెరువు నుంచి జెడ్రాగంపేటలోని భావిచెట్టు చెరువులోనికి వరద ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. ఈ చెరువు నిండటంతో నీరంతా జెడ్రాగంపేట కాలనీల్లోకి చేరింది. జిల్లా ఉపాధ్యక్షుడు కందులు చిట్టిబాబు గ్రామంలోని ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని, అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామన్నారు.



విద్యుదాఘాతానికి గురై భార్యాభర్తలు మృతి

గోపాలపురం: విద్యుదాఘాతానికి గురై భార్యాభర్తలు మృతి చెందారు. ఈ ఘటన గురువారం తూర్పుగోదావరి జిల్లా గోపాలపురంలోని కుమ్మరికుంట కాలనీలో జరిగింది. గ్రామానికి చెందిన పెంటబోయిన అప్పల నరసమ్మ(53), పెంటబోయిన పెద్ద

లాఠీలకు భయపడొద్దు

మొదటిపేజీ తరువాయి

'ఓటు చోరీ'కి వ్యతిరేకంగా దిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నవంబరు 1న ఇండియా కూటమి తలపెట్టిన నిరసనలపై కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ (ఝష్ట్రబశ్రీ +ఝఅఎష్ట్రఅ) వెనక్కి తగ్గేలా కనిపించడం లేదు. దీపావళి పండగ నేపథ్యంలో తమ వ్యాపారాలు దెబ్బతింటాయని, మార్చ్‌ను వాయిదా వేసుకోవాలని స్థానిక వ్యాపార సంఘాలు అభ్యర్థిస్తున్నా.. ఆయన ర్యాలీ నిర్వహణకే మొగ్గు చూపుతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ఎక్స్‌లో ఒక పోస్టు పెట్టారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని రక్షించాలనుకునే వారంతా మార్చ్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

"ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు, ఓటు చోరీని అడ్డుకునేందుకు, రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు 'చలో దిల్లీ రామ్‌లీలా మార్చ్'ను నిర్వహిస్తున్నాం. ఇది ఏ రాజకీయ పార్టీకి చెందిన ర్యాలీ కాదు. నరేంద్రమోదీ (గ్రావీ వీశీఎఅ), అమిత్ షా, జ్ఞానేశ్ కుమార్‌తో విసిగిపోయిన ప్రజలంతా ఈ నిరసన ర్యాలీలో పాల్గొనచ్చు. పోలీసులు, లాఠీ ఛార్జీలకు భయపడొద్దు. మాతో కలిసి రండి. రాజ్యాంగాన్ని, భారత జాతిని కాపాడేందుకు మనందరం కలిసి నడుద్దాం. ఇది దేశయాత్ర.. ఇది మీ యాత్ర" అని రాహుల్ రాసుకొచ్చారు.

టాటాపై రాహుల్ శ సీతారామన్

దీపావళి పండగ సీజన్‌లో దిల్లీలో పెద్దఎత్తున వ్యాపార కార్యకలాపాలు జరుగుతాయని 'ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ' పేర్కొంది. అయితే, నవంబరు 1న చేపట్టే నిరసన కారణంగా రామ్‌లీలా మైదానం పరిసరాల్లో దాదాపు రూ.10 వేల కోట్ల వ్యాపారంపై ప్రభావం పడొచ్చని అంచనా వేసింది. ఈ నేపథ్యంలో నవంబరు 10 తర్వాత నిరసనను నిర్వహించాలని సీటీఐ, వ్యాపార సంఘాలు కోరుతున్నాయి. ఈ అభ్యర్థనలపై రాహుల్ ఇప్పటికే స్పందించారు. "మీ సమస్యలు మాకు అర్థమవుతున్నాయి. అయితే.. మెట్రోలను ప్రభుత్వమే నిలిపివేసింది. రోడ్లనూ మూసివేసింది. దేశ రాజధానిని లాక్‌డౌన్‌లో ఉంచింది. ఓట్లనే చోరీ చేస్తే.. ఇక మీ దుకాణాలు, సేవింగ్స్, పిల్లల భవిష్యత్తు.. ఏదీ సురక్షితంగా ఉండదు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని ప్రధాని మోదీతో చెప్పండి. అప్పుడు 30 సెకన్లలోనే ఈ నిరసనలన్నీ ఆగిపోతాయి" అని కాంగ్రెస్ ఎంపీ వెల్లడించిన సంగతి తెలిసిందే.

కెప్టెన్ స్మిత్ మచ్ఛర్‌కు యూఏఈ అత్యున్నత పౌర పురస్కారం

మొదటిపేజీ తరువాయి

మచ్ఛర్‌కు ఫస్ట్ క్లాస్ ఆర్డర్ ఆఫ్ జాయెద్ 2 పురస్కారం ప్రదానం చేస్తున్న యూఏఈ ఉప ప్రధాని బిన్ రషీద్

దుబాయ్: ఫ్లైదుబాయ్ విమానం కూల్చివేత ప్రయత్నాన్ని అడ్డుకొని 170 మందికి పైగా ప్రయాణికుల ప్రాణాలు కాపాడిన భారతీయ కెప్టెన్ స్మిత్ మచ్ఛర్‌కు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అరుదైన గౌరవం ఇచ్చింది. ఆయనతోపాటు నాటి విపత్కర పరిస్థితుల్లో విమానంలో ఉన్న సిబ్బందిని సత్కరించి యూఏఈ అత్యున్నత పౌర పురస్కారం 'ఫస్ట్‌క్లాస్ ఆర్డర్ ఆఫ్ జాయెద్ 2'ను అందజేసింది. యూఏఈ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ ఈ కార్యక్రమంలో పాల్గొని కెప్టెన్ స్మిత్ బృందాన్ని అభినందించారు. యూఏఈ ఉప ప్రధాని, దుబాయ్ యువరాజు షేక్ హమ్దాన్ బిన్ మహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్ పతకాలు అందజేసినట్లు మంగళవారం అధికారిక ప్రకటన వెలువడింది. సెప్టెంబరు 30న దుబాయ్ నుంచి టెల్‌అవీవ్‌కు బయల్దేరిన విమానంలో కెప్టెన్ స్మిత్ మచ్ఛర్‌పై ఒమన్‌కు చెందిన కోపైలట్ కాక్‌పిట్‌లోని చిరు గొడ్డలితో దాడి చేసిన ఘటన ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. రక్తమోడుతూ, కంటిచూపు మసకబారినా ధైర్యాన్ని కోల్పోకుండా పోరాడిన స్మిత్ విమానం సురక్షితంగా కిందకి దిగేందుకు దోహదపడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కెప్టెన్ స్మిత్‌కు ఇజ్రాయెల్ సైతం ఆ దేశ అత్యున్నత శౌర్య పురస్కారం 'ప్రెసిడెన్షియల్ అవార్డ్ ఫర్ సివిలియన్ హీరోయిజం'ను ప్రకటించింది.

అధికారుల అప్రమత్తత వల్లే ప్రాణ నష్టం తగ్గింది: సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

కోనసీమ: గత తుపానులను దృష్టిలో పెట్టుకుని పనిచేశాం, అర్నబ్ తుపాను ను సమర్థవంతంగా ఎదుర్కొన్నామని సీఎం చంద్రబాబు అన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో గురువారం ఏరియల్ సర్వే నిర్వహించారు. కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం చెయ్యేరులో క్షేత్రస్థాయి పరిశీలన తర్వాత సీఎం మీడియాతో మాట్లాడారు. " అధికారులు, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని అప్రమత్తం చేశాం. అధికారుల అప్రమత్తతతో ప్రాణ నష్టం తగ్గింది. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నాం. మారుమూల ప్రాంతాలకు వెళ్లాలన్నా ఎక్కడా అడ్డంకులు లేకుండా.. రహదారులపై కూలిన చెట్లన్నీ తొలగించాం. టెలి కమ్యూనికేషన్‌లో కొన్ని ఇబ్బందులు తలెత్తాయి. సెల్ టవర్ల వద్ద టెలికాం సంస్థలు జనరేటర్లు ఏర్పాటు చేయకపోవడంతో సమస్యలొచ్చాయి. కోనసీమ, పశ్చిమగోదావరి జిల్లాల్లోనే ఎక్కువగా విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయి. ఇవాళ సాయంత్రానికి దాదాపు అన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తాం. వెయ్యి మంది విద్యుత్ సిబ్బందిని పంపించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరాం. తెలంగాణ ప్రభుత్వం కూడా సాయం చేసేందుకు ముందుకొచ్చింది. అవసరమైతే తమిళనాడు, కర్ణాటక ప్రభుత్వాల సాయం కోరతాం. ఎల్లుండి లోగా ప్రతి ఇంటికీ విద్యుత్ సరఫరా చేసే బాధ్యత తీసుకుంటాం. ప్రాథమిక అంచనా ప్రకారం రూ.4,600 కోట్లకు పైగా నష్టం జరిగింది. నష్ట పరిశీలనకు రేపు కేంద్ర బృందం వస్తుంది. అన్నివిధాలా అండగా ఉంటామని అమిత్‌షా భరోసా ఇచ్చారు" అని సీఎం తెలిపారు. అంతకు ముందు వేట్లపాలెంలో అర్నబ్ తుపాను బాధిత రైతులతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. దెబ్బతిన్న కొబ్బరి చెట్టుకు రూ.1500 చొప్పున సాయం అందిస్తామని తెలిపారు. పునరావాస శిబిరాల్లో ఉన్న బాధిత కుటుంబాలకు 25 కిలోల చొప్పున బియ్యం ఇచ్చి ఇళ్లకు పంపిస్తామని చెప్పారు. మంత్రి అచ్చెన్నాయుడుతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు సీఎం పర్యటనలో పాల్గొన్నారు.

ఏపీ సీఎం చంద్రబాబును అభినందిస్తున్నా: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: "తెలంగాణ కంటే తక్కువ వర్షపాతం ఉన్నా ఏపీలో కరవు లేదు. చంద్రబాబు ముందు చూపుతో నీళ్లు ఎత్తిపోసుకున్నారు. నీళ్లు ఎత్తిపోసుకోవడం వల్లే ఏపీలో కరవు, క్రాప్‌హాలిడే లేవు. ఈ విషయంలో చంద్రబాబును అభినందిస్తున్నా" అని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు.

తెలంగాణలో లోటు వర్షపాతం 17 నుంచి 20 శాతం మాత్రమే ఉందని, సీఎం రేవంత్ వల్లే రాష్ట్రంలో కరవు వచ్చిందన్నారు. "కరవుపై రేవంత్‌రెడ్డి అవాస్తవాలు చెబుతున్నారు. తీవ్రమైన కరవులో ఉన్నామని చెబుతూనే.. మూసీ సుందరీకరణ ఎందుకు? మూసీ పేరుతో రూ.1.50 లక్షల కోట్ల లూటీకి సిద్ధమయ్యారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఏం జరుగుతుందో రాహుల్ గాంధీకి ఏమైనా తెలుస్తోందా. రాష్ట్రం ఓవైపు కరవుతో అల్లాడుతుంటే.. మూసీ సుందరీకరణ చేపడుతున్నారు" అని కేటీఆర్ విమర్శించారు.

ఇంకా క్షమాపణలు చెప్పేవాళ్లు చాలా మంది ఉన్నారు

మాజీ మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు ఇంకా చూడలేదని, చూశాక లీగల్ టీమ్‌తో చర్చిస్తానని చెప్పారు. నిజం నిలకడ మీద తేలుతుందని పెద్దలు ఎప్పుడో చెప్పారు.. ఇంకా క్షమాపణలు చెప్పేవాళ్లు చాలా మంది ఉన్నారని కేటీఆర్ వ్యాఖ్యనించారు. తనపై వచ్చిన ఆరోపణలన్నీ దూది పింజల్లా తేలిపోతాయన్నారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శుక్రవారం అక్టోబర్ 30, 2026

నీటి సంరక్షణ ప్రజా ఉద్యమంగా మారాలి:

మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ అక్టోబర్ 29 జన తెలంగాణ

నీటి దుర్వినియోగాన్ని అరికట్టేందుకు జలమండలి ‘ూూూచీ×’ యాప్ ప్రారంభం

ప్రతి పౌరుడు వాటర్ వాలంటీర్‌గా మారాలి

జరిమానాలు విధించడం కాదు.. ప్రజల్లో బాధ్యత పెంచడమే ప్రభుత్వ లక్ష్యం

ఎల్-నినో పరిస్థితుల నేపథ్యంలో నీటి పొదుపు అత్యంత అవసరం

ప్రతి ఇంట్లో వర్షపు నీటి సంరక్షణ, నీటి పునర్వినియోగానికి ప్రాధాన్యం

భూగర్భ జలాల పరిరక్షణకు ఇంకుడు గుంతల ఏర్పాటు తప్పనిసరిలి

హైదరాబాద్ భవిష్యత్తు అవసరాలకు గోదావరి ఫేజ్-2, 3 ప్రాజెక్టులు

నీటి వృథాను అరికట్టడంలో ప్రజలు భాగస్వాములు కావాలి

జలమండలి ఎండీ కె. అశోక్ రెడ్డి తాగునీటి పరిస్థితులను వివరించారు..

నీటి సంరక్షణ ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు సామాజిక బాధ్యతగా స్వీకరించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. పెరుగుతున్న హైదరాబాద్ నగర జనాభా, తగ్గుతున్న భూగర్భ జలాలు, రాబోయే ఎల్-నినో పరిస్థితుల నేపథ్యంలో నీటి పొదుపును ప్రజా ఉద్యమంగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు.

గురువారం ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో నీటి దుర్వినియోగాన్ని అరికట్టేందుకు రూపొందించిన ‘ూూూచీ×’ (పానీ) మొబైల్ యాప్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా నీటి సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, భూగర్భ జలాల పరిరక్షణ, నీటి పునర్వినియోగం, భవిష్యత్తు తాగునీటి అవసరాలపై మాట్లాడారు.

జరిమానాల కంటే ప్రజల్లో మార్పే ముఖ్యం:

తాగునీటి దుర్వినియోగాన్ని అరికట్టేందుకు కేవలం అధికారుల పర్యవేక్షణ సరిపోదని, ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని మంత్రి పేర్కొన్నారు. నగరంలోని ప్రతి ప్రాంతంలో జరుగుతున్న నీటి వృథాను గుర్తించేందుకు ప్రజల సహకారం తీసుకోవాలనే ఉద్దేశంతో ‘ూూూచీ× యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు.

నీటి దుర్వినియోగానికి పాల్పడేవారిపై జరిమానాలు విధించడం ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం కాదని, అలాంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రజల్లో అవగాహన, బాధ్యత పెంచడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ముందుగా అవగాహన కల్పిస్తామని, అయినప్పటికీ నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలతో పాటు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రతి పౌరుడు వాటర్ వాలంటీర్‌గా మారాలి:

సమాజ హితం కోరుకునే ప్రతి ఒక్కరూ వాటర్ వాలంటీర్‌గా నమోదు చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. పాత్రికేయులు, ఆర్టీఐ కార్యకర్తలు, ప్రభుత్వ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులు, యువతతో పాటు ఆసక్తి ఉన్న పౌరులందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావచ్చన్నారు.

తమ పరిసరాల్లో తాగునీటి వృథా, దుర్వినియోగం జరుగుతున్నట్లు గుర్తిస్తే ‘ూూూచీ× యాప్ ద్వారా జలమండలి అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అందిన సమాచారంపై అధికారులు పరిశీలించి తగిన చర్యలు చేపడతారని తెలిపారు. నీటి సంరక్షణలో చురుగ్గా పాల్గొనే వాలంటీర్ల సేవలను గుర్తించి ప్రోత్సహిస్తామన్నారు.

భారీ వర్షాలు కురిసినా పెరగని భూగర్భ జలాలు:



హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ భూగర్భ జలాలు ఆశించిన స్థాయిలో పెరగకపోవడం ఆందోళనకరమని మంత్రి పేర్కొన్నారు. వర్షాల సమయంలో రహదారులు జలమయమవుతున్నా, ఆ నీటిని భూమిలోకి ఇంకించే వ్యవస్థలు తగినంతగా లేకపోవడం వల్ల విలువైన జలవనరులు వృథా అవుతున్నాయని తెలిపారు.

గతంలో గ్రామాల్లో చెరువులు, బావులు, సహజ నీటి నిల్వ వ్యవస్థల ద్వారా భూగర్భ జలాలు సంరక్షించబడేవని గుర్తుచేశారు. ప్రస్తుతం నగర విస్తరణ, కాంక్రీటు నిర్మాణాలు, బహుళ అంతస్తుల భవనాల పెరుగుదలతో వర్షపు నీరు భూమిలోకి ఇంకే అవకాశాలు తగ్గుతున్నాయని వివరించారు.

ప్రతి భవనంలో వర్షపు నీటి సంరక్షణ తప్పనిసరి:

నగరంలోని నివాస గృహాలు, అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలు, వాణిజ్య సముదాయాల్లో వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థలను సమర్థంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ పలు ప్రాంతాల్లో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్, నీటి రీసైక్లింగ్, మురుగునీటి శుద్ధి వ్యవస్థలు సక్రమంగా అమలు కావడం లేదని పేర్కొన్నారు.

ఈ పరిస్థితిని మార్చేందుకు మున్సిపల్ సంస్థలు, జలమండలి, సంబంధిత ప్రభుత్వ విభాగాల సమన్వయంతో చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గేటెడ్ కమ్యూనిటీలు నీటి పునర్వినియోగాన్ని పెంచుకోవాలని, అవసరమైన చోట ఎస్టీపీలను ఏర్పాటు చేసి శుద్ధి చేసిన నీటిని తాగేతర అవసరాలకు వినియోగించాలని సూచించారు.

హైదరాబాద్ భవిష్యత్తుకు గోదావరి జలాలు:

వేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్ నగరానికి భవిష్యత్తులో తాగునీటి అవసరాలు మరింత పెరుగుతాయని మంత్రి తెలిపారు. ప్రస్తుతం నగరానికి దూర ప్రాంతాల్లోని కృష్ణా, గోదావరి తదితర జలవనరుల నుంచి నీటిని తరలించాల్సి వస్తోందని, ఇందుకోసం భారీ మౌలిక సదుపాయాలు అవసరమవుతున్నాయని వివరించారు.

గోదావరి ఫేజ్-2, 3 ప్రాజెక్టుల ద్వారా నగరానికి అదనపు జలాలను అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. గతంలో చేపట్టిన మంజీరా, సింగూరు, కృష్ణా, గోదావరి తాగునీటి పథకాలను ప్రస్తావిస్తూ, పెరుగుతున్న నగర అవసరాలకు అనుగుణంగా దీర్ఘకాలిక ప్రణాళికలు అవసరమని పేర్కొన్నారు.

కొత్త నీటి వనరులను సమకూర్చుకోవడంతో పాటు ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని సమర్థంగా వినియోగించుకోవడం కూడా అంతే ముఖ్యమని స్పష్టం చేశారు.

ఎల్‌నినో నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు:

రాబోయే ఎల్-నినో పరిస్థితుల నేపథ్యంలో తాగునీటి లభ్యతపై సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే భూగర్భ జలాల తగ్గుదల, ట్యాంకర్లకు పెరుగుతున్న డిమాండ్ వంటి అంశాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని ముందస్తు చర్యలు చేపడుతోందన్నారు.

నీటి వనరులను పెంచుకోవడం, సరఫరా వ్యవస్థను బలోపేతం చేయడం, నీటి వృథాను తగ్గించడం, ప్రజల్లో అవగాహన పెంచడం వంటి చర్యలను సమాంతరంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రతి నీటి బొట్టును కాపాడుకోవాలి:

నీటి సంరక్షణను ప్రతి కుటుంబం తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని మంత్రి కోరారు. తాగునీటిని వాహనాలు కడగడం, ఫ్లోర్లు శుభ్రం చేయడం వంటి అవసరాలకు వృథా చేయవద్దని సూచించారు. ఇళ్లు, హోటళ్లు, ఆసుపత్రులు, లాడ్జీలు, వాణిజ్య సంస్థలు తమ నీటి వినియోగ విధానాలను సమీక్షించుకుని పొదుపు చర్యలు చేపట్టాలన్నారు.

ప్రతి ఒక్కరూ ముందుగా తమ ఇంట్లో నీటి వృథాను అరికట్టాలని, ఆ తర్వాత తమ పరిసరాల్లో జరిగే దుర్వినియోగాన్ని అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

నీటిని పొదుపు చేయడం మన బాధ్యత. నీటి దుర్వినియోగాన్ని అరికట్టడం మన సామాజిక కర్తవ్యం. ప్రతి పౌరుడు వాటర్ వాలంటీర్‌గా మారి భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించడంలో భాగస్వామి కావాలి.. అనే సందేశంతో మంత్రి తన ప్రసంగాన్ని ముగించారు.

వాటర్ వాలంటీర్ నమోదు:

జలమండలి అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆసక్తి ఉన్న పౌరులు వాటర్ వాలంటీర్లుగా నమోదు చేసుకోవచ్చు.

ష్ట్రజూం://వతీజూ.ష్ట్రఎనవతీఘఎఘనఎఘ్‌వతీ.స్త్రశీజ.అఅ/ఘశ్రీఎ/ఎశీశ్రీబఱ్‌వవతీ=వస్త్రఅర్‌తీఘ్‌అశీఅ.ఘంజూఇ

నమోదు ధ్రువీకరణ అనంతరం ‘ూూూచీ× యాప్ ద్వారా నీటి దుర్వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని అధికారులకు అందించవచ్చు.

జలమండలి ఎండీ కె. అశోక్ రెడ్డి తాగునీటి పరిస్థితులను వివరించారు...-

ఈ సందర్భగా జలమండలి ఎండీ కె. అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గడం, సింగూరు- మంజీరా జలాశయాల్లో నీటి నిల్వలు పడిపోవడంతో రాబోయే వేసవిలో తాగునీటి సరఫరాకు సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం నగరానికి రోజుకు 560 నుంచి 570 ఎంజీడీల నీటిని సరఫరా చేస్తున్నప్పటికీ, భూగర్భ జలాలు తగ్గడంతో ట్యాంకర్ల డిమాండ్ గణనీయంగా పెరుగుతోందని తెలిపారు.

వచ్చే జనవరి నుంచి ఆగస్టు వరకు సింగూరు- మంజీరా నుంచి సుమారు 100 ఎంజీడీల నీటి కొరత ఏర్పడే అవకాశం ఉందన్నారు. దీన్ని అధిగమించేందుకు గోదావరి, కృష్ణా, ఉస్మాన్‌సాగర్ నుంచి అదనంగా 60 ఎంజీడీల నీటిని సమీకరించేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. అయినప్పటికీ 40 నుంచి 50 ఎంజీడీల లోటు ఉండే అవకాశం ఉందని, పటాన్‌చెరు నుంచి నార్సింగి వరకు సుమారు మూడు లక్షల కనెక్షన్లపై ప్రభావం పడవచ్చని పేర్కొన్నారు. ఇప్పటికే అత్యవసర కార్యాచరణ ప్రణాళికను ప్రభుత్వానికి సమర్పించినట్లు తెలిపారు.

నీటి సంరక్షణ, ఇంకుడు గుంతల నిర్మాణంపై గౌరవ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు నిరంతరం ప్రత్యేక చొరవ చూపుతున్నారని పేర్కొన్నారు. రాబోయే పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రతి కుటుంబం కనీసం 20 శాతం నీటిని పొదుపు చేయాలని, నీటి సంరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో మూడు రీజియన్ల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు పంకజ, సామ్రాట్ అశోక్, సంతోష్, టెక్నికల్ డైరెక్టర్ ప్రభు, డైరెక్టర్లు నారాయణ, వాసా సత్యనారాయణ, కిరణ్ కుమార్, ఫైనాన్స్ డైరెక్టర్ శ్రీనివాస్, సీజీఎంలు, జీఎంలు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

నీటి సంరక్షణ -- ప్రతి పౌరుడి బాధ్యత:

హైదరాబాద్ అక్టోబర్ 29 జన తెలంగాణ

నీరు మనందరి ఉమ్మడి సంపద. ప్రతి నీటి బొట్టును సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది.

రాబోయే ఎల్-నినో పరిస్థితుల నేపథ్యంలో తాగునీటి లభ్యతపై సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉంది.

ఈ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కోవడానికి ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోంది.

ప్రతి కుటుంబం నేటి నుంచే తమ నీటి వినియోగాన్ని కనీసం 20 శాతం తగ్గించుకోవాలి.

2. ‘ూూూచీ× యాప్ -- ప్రజల భాగస్వామ్యంతో నీటి సంరక్షణ:

తాగునీటి వృథా, దుర్వినియోగాన్ని అరికట్టేందుకు జలమండలి ప్రత్యేకంగా ‘ూూూచీ× మొబైల్ యాప్ అందుబాటులోకి తీసుకొస్తోంది.

ప్రజలను నీటి సంరక్షణ ఉద్యమంలో భాగస్వాములను చేయడమే ఈ యాప్ ప్రధాన లక్ష్యం.

తమ పరిసరాల్లో నీటి వృథా, దుర్వినియోగాన్ని గుర్తించి అధికారుల దృష్టికి తీసుకురావడానికి ఈ యాప్ ఉపయోగపడుతుంది.

3. సేవ్ వాటర్ వాలంటీర్ల నమోదు:

నీటి సంరక్షణపై ఆసక్తి ఉన్న ప్రతి పౌరుడు ఝజవ ఔఘ్‌వతీ ఎశీశ్రీబఱ్‌వవతీ గా నమోదు చేసుకోవచ్చు.

ప్రభుత్వ గుర్తింపు పొందిన గుర్తింపు పత్రంతో జలమండలి వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలి.

వివరాల పరిశీలన అనంతరం వాలంటీర్‌గా గుర్తింపు లభిస్తుంది.

గూగుల్ ప్లే స్టోర్ నుంచి ‘ూూూచీ× యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని నీటి దుర్వినియోగంపై ఫిర్యాదులు చేయవచ్చు.

వాలంటీర్ నమోదు లింక్: ఎవీఔూదీ ఝజవ ఔఘ్‌వతీ ఎశీశ్రీబఱ్‌వవతీ =వస్త్రఅర్‌తీఘ్‌అశీఅ

4. ఫిర్యాదుల పరిశీలన -- చర్యలు:

ప్రతి ఫిర్యాదుపై ఝామీ ఆధారిత ధ్రువీకరణ ఉంటుంది.

ఫిర్యాదు చేసిన వాలంటీర్ వివరాలను గోప్యంగా ఉంచుతారు.

అందిన ఫిర్యాదులపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహిస్తారు.

నీటి దుర్వినియోగం నిర్ధారణ అయితే సంబంధిత వ్యక్తులు లేదా సంస్థలకు నోటీసులు జారీ చేసి, నిబంధనల ప్రకారం జరిమానాలు విధిస్తారు.

బాధ్యతాయుతమైన ఫిర్యాదులను ప్రోత్సహిస్తూ, పారదర్శకంగా



చర్యలు తీసుకుంటారు.

5. ఉత్తమ వాలంటీర్లకు ప్రత్యేక గుర్తింపు:

నీటి సంరక్షణలో విశేషంగా కృషి చేసే వాలంటీర్లను ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహిస్తుంది.

ఉత్తమ సేవ్ వాటర్ వాలంటీర్లతో గౌరవ ముఖ్యమంత్రి స్వయంగా సమావేశమై అభినందిస్తారు.

ప్రతి కాలనీ, ప్రతి అపార్ట్‌మెంట్, ప్రతి నివాస సముదాయం నుంచి వాలంటీర్లు ముందుకు రావాలి.

6. తాగునీటి దుర్వినియోగానికి అడ్డుకట్ట:

తాగునీటిని ప్రధానంగా తాగడానికి, ఇతర అత్యవసర గృహ అవసరాలకు మాత్రమే వినియోగించాలి.

తాగునీటితో వాహనాలు, ఫ్లోర్లు కడగడాన్ని నివారించాలి.

ఓవర్‌హెడ్ ట్యాంకులు, సంపుల నుంచి నీరు పొంగిపొర్లకుండా చర్యలు తీసుకోవాలి.

ప్రతి ఇంట్లో నీటి లీకేజీలను వెంటనే అరికట్టాలి.

ప్రతి ఇంట్లో, ప్రతి భవనంలో ఇంకుడు గుంతలు, వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలి

7. శుద్ధి చేసిన మురుగునీటి పునర్వినియోగం --డయల్ - ఏ- గ్రీన్ టాంకర్ సేవలు:

పార్కులు, ఉద్యానవనాలు, ల్యాండ్‌స్కేపింగ్ వంటి తాగునీరు అవసరం లేని పనులకు ఝూల ద్వారా శుద్ధి చేసిన నీటిని వినియోగించాలి.

నిర్మాణ రంగం మరియు పారిశ్రామిక అవసరాలకు శుద్ధి నీటిని వినియోగించాలి

తాగునీటిపై ఒత్తిడిని తగ్గించడానికి ప్రత్యామ్నాయ నీటి వనరులను సమర్థంగా ఉపయోగించుకోవాలి.

8. ప్రజలకు పిలుపు:

నీటి సంరక్షణ కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు. ప్రజల భాగస్వామ్యంతోనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయి.

ప్రతి కుటుంబం, ప్రతి కాలనీ నీటి పొదుపులో ఆదర్శంగా నిలవాలి.

ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే నీటి ఎద్దడి పరిస్థితులను ఎదుర్కోవడానికి అందరం కలిసికట్టుగా పనిచేయాలి.

ప్రధాన సందేశం: నీటిని పొదుపు చేయడం అంటే మన భవిష్యత్తును కాపాడుకోవడమే. నీటి వృథాను అరికట్టడానికి ప్రతి పౌరుడు ఒక వాటర్ వారియర్‌గా మారాలి. ప్రతి ఇంట్లో 20 శాతం నీటిని ఆదా చేస్తే నగరవ్యాప్తంగా ఎంతో విలువైన నీటిని సంరక్షించుకోవచ్చు. నీటి సంరక్షణను ప్రభుత్వ కార్యక్రమంగా మాత్రమే కాకుండా ప్రజా ఉద్యమంగా మార్చుదాం. నేటి నీటి పొదుపే రేపటి నీటి భద్రత.

“ప్రతి ఇంట్లో 20 శాతం నీటి పొదుపు -- ప్రతి పౌరుడు ఒక వాటర్ వారియర్..!”

“ప్రతి చుక్కను కాపాడుదాం.. ప్రతి ఒక్కరం వాటర్ వారియర్ గా మారుదాం..!”

ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లకుండా లక్షిత వర్గాలకే వినియోగించాలి

అర్హులందరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందాలి

ఆవాసాల్లో మౌలిక సదుపాయాలు.. గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవల విస్తరణ

అధికారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ దిశానిర్దేశం

హైదరాబాద్, అక్టోబరు 29: జన తెలంగాణ

ఎస్సీ, ఎస్టీల ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి ఉద్దేశించిన ప్రత్యేక అభివృద్ధి నిధులను సమర్థవంతంగా వినియోగించి, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఇరువురు మంత్రులు సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు నిర్దేశిత లక్ష్యాలకు మాత్రమే వినియోగించేలా పటిష్ఠమైన పర్యవేక్షణ వ్యవస్థను అమలు చేయాలని స్పష్టం చేశారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో గురువారం వ్యవసాయం, ఇంధనం, వైద్య ఆరోగ్యం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పురపాలక తదితర శాఖల్లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల వినియోగంపై ఉన్నతాధికారులతో ఉప ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

ఈ సమావేశంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పాల్గొని పలు కీలక సూచనలు చేశారు.

నిధులు దారి మళ్లకుండా పకడ్బందీ చర్యలు

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను గత ప్రభుత్వాల మాదిరిగా ఇతర అవసరాలకు మళ్లించే పరిస్థితి ఇకపై ఉండకూడదని మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ స్పష్టం చేసినట్లు సమావేశంలో అధికారులు, సంబంధిత శాఖలకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి కేటాయించిన నిధులను లక్షిత వర్గాల సంక్షేమం, అభివృద్ధికే వినియోగించాలనే స్పష్టమైన విధానంతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

సబ్‌ప్లాన్ కింద కేటాయించిన ప్రతి రూపాయి ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి ఉపయోగపడేలా శాఖల వారీగా వ్యయం, లబ్ధిదారుల వివరాలు, భౌతిక పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి సూచించారు.

నిధుల వినియోగంలో జాప్యం చోటుచేసుకోకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.

ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు

రైతు భరోసా, సబ్సిడీ విత్తనాలు, వ్యవసాయ యాంత్రీకరణ వంటి పథకాల ద్వారా ఎస్సీ, ఎస్టీ రైతులకు అందుతున్న ప్రయోజనాలను సమగ్రంగా నమోదు చేయాలని భట్టి విక్రమార్క సూచించారు. భూమి యాజమాన్యం ఆధారంగా అమలవుతున్న పథకాల వల్ల సబ్‌ప్లాన్ నిధుల వినియోగంలో ఏర్పడుతున్న వ్యత్యాసాలను గుర్తించి, అవసరమైన చోట ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని ఆదేశించారు.

అర్హులైన ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారుల వివరాలను క్షేత్రస్థాయిలో ధ్రువీకరించి, పథకాల వారీగా లబ్ధిదారుల పేర్లు, గ్రామాలు, సామాజిక వర్గం, అందిన ప్రయోజనాల వివరాలతో డిజిటల్ రికార్డు రూపొందించాలని సూచించారు. ప్రతి శాఖ తన పరిధిలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అందించిన ప్రయోజనాలను స్పష్టమైన గణాంకాలతో వెల్లడించాలని అన్నారు.

1,300 ఎకరాల ఖాళీ భూమిపై దృష్టి

జిల్లా కలెక్టర్ల నుంచి అందిన సమాచారం ప్రకారం రాష్ట్రంలో సుమారు 1,300 ఎకరాల మేర ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్నట్లు అధికారులు సమావేశంలో వివరించారు. ఈ భూమిని అవసరాలకు అనుగుణంగా వినియోగించే అవకాశాలను పరిశీలించాలని భట్టి విక్రమార్క సూచించారు. ఇప్పటికే గుర్తించిన స్థలాలను అర్హులైన కుటుంబాలకు అందించేందుకు అవసరమైన అనుమతులు, తదుపరి చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు.

గృహ స్థలాలు లేని అర్హులైన కుటుంబాలకు స్థలాలు సమకూర్చేందుకు అవసరమైన చోట భూసేకరణ ప్రతిపాదనలను పరిశీలించాలని తెలిపారు.

ఆవాసాల్లో మౌలిక సదుపాయాలు

ఎస్సీ, ఎస్టీ ఆవాసాల్లో మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సూచించారు. విద్యుత్ సదుపాయాలు లేని ఆవాసాలను గుర్తించి విద్యుత్ లైన్లు, వైరింగ్, స్తంభాల ఏర్పాటు తదితర పనులను చేపట్టేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని అన్నారు.

ప్రతి నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల సామాజిక అవసరాలను గుర్తించి కమ్యూనిటీ హాళ్లు, శ్మశానవాటికలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని భట్టి విక్రమార్క సూచించారు. స్థానిక అవసరాల ఆధారంగా ప్రాధాన్య క్రమంలో ప్రతిపాదనలు సిద్ధం చేసి, వివిధ శాఖల సమన్వయంతో పనులను చేపట్టాలని ఆదేశించారు.

గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలు విస్తరించాలి

ఏజెన్సీ ప్రాతాల్లో వైద్య సేవలను మరింత విస్తరించేందుకు మొబైల్ వైద్య యూనిట్ల ఏర్పాటుపై సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సూచించారు. మారుమూల గిరిజన ప్రాంతాలకు వైద్యులు, మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో వైద్య సేవలు అందే విధంగా వ్యవస్థను బలోపేతం చేయాలని అన్నారు.

ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం, విద్యుత్, గృహ వసతి, వైద్యం, సామాజిక మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా లక్షిత వర్గాల జీవన ప్రమాణాలను పెంచేందుకు సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలని ఇరువురు నేతలు అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో ఉన్నతాధికారులు నవీన్ మిట్టల్, సందీప్‌కుమార్ సుల్తానియా, సురేంద్రమోహన్, సిక్తా పట్నాయక్, క్రిస్టినా, విజయేంద్రబోయి, గోపి, గుగులోతు రవి నాయక్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంబాగ్ సబ్‌స్టేషన్‌లో 8 నుంచి 12.5 ఎంవీఏకు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యం పెంపు

6,000 మందికి పైగా వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా -- రూ.1.2 కోట్లతో పనులు పూర్తి

హైదరాబాద్ అక్టోబర్ 29 జన తెలంగాణ



వినియోగదారులకు నాణ్యమైన, విశ్వసనీయ విద్యుత్ సరఫరా అందించే లక్ష్యంతో ఇబ్రహీంబాగ్ 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యాన్ని 8 ఎంవీఏ నుంచి 12.5 ఎంవీఏకు పెంచి, గురువారం ఉదయం 7:30 గంటలకు విజయవంతంగా ఛార్జ్ చేశారు. ఈ పనుల కోసం టీడడీ బడ్జెట్ నుంచి రూ.1.2 కోట్లు వెచ్చించారు.

ఈ సామర్థ్య పెంపుతో ఉస్మాన్ సాగర్, నార్సింగి, పాషా కాలనీ, నెక్నంపూర్, ఇబ్రహీంబాగ్, అలీజాపూర్, వైఎస్ఆర్ కాలనీ ప్రాంతాల్లోని 4,542 గృహ, 754 వాణిజ్య వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందనుంది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

ఎల్. గోపయ్య, చీఫ్ ఇంజినీర్, రంగారెడ్డి జోన్

టి. చంద్రశేఖర్, సూపరింటెండింగ్ ఇంజినీర్, సైబర్‌సిటీ సర్కిల్

రమేష్ చంద్ర మాచిరాజు, డివిజనల్ ఇంజినీర్, ఇబ్రహీంబాగ్

హైమానంద రామిశెట్టి, డివిజనల్ ఇంజినీర్ (ప్రొటెక్షన్), రంగారెడ్డి

సత్యనారాయణ రెడ్డి, అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్, ఇబ్రహీంబాగ్

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

జాబ్ క్యాలెండర్ ఇస్తామని,స్కాం క్యాలెండర్ ఇచ్చారు.

బీ ఆర్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ .ఎస్ .ప్రవీణ్ కుమార్

హైదరాబాద్ అక్టోబర్ 29 జన తెలంగాణ

జాబ్ క్యాలెండర్ ఇస్తామని,స్కాం క్యాలెండర్ ఇచ్చారనీ మండిపడ్డారు
టామ్ కామ్ ను, టామ్ స్కాం గా మార్చారు.
మంత్రి వివేక్ పై క్రిమినల్ కేసు,చీటింగ్ కేసులు పెట్టాలి.
బాధితులందరికీ కట్టిన ఫీజు తిరిగి చెల్లించాలన్నారు
కాంగ్రెస్ పార్టీ తెరతీసిన మరో స్కాం. అని
టామ్ కామ్ స్కాం. అని
కార్మిక, శక్తి శాఖ ఆధ్వర్యంలో వందలాది మందిని మోసం?చేశారు.
స్కాం లకు చిరునామా గా కాంగ్రెస్. మారిందని
జనవరి 2023 లో ఎన్నికల ముందు జాబ్ క్యాలెండర్ అని చెప్పి,ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు అని అవన్నీ చేయకుండా ఇపుడు నెలకో స్కాం చేస్తున్నారనీ ధ్వజమెత్తారు
జనవరిలో సివిల్ సప్లయ్స్ స్కాం. అని
ఫిబ్రవరి లో ఫ్లై యాష్ స్కాం
మార్చి లో ఇసుక స్కాం.
ఏప్రిల్ లో ఆర్టీసి కాంట్రాక్ట్ స్కాం
మే లో అమృత్ టెండర్ స్కాం
జూన్ లో ఫోర్త్ సిటీ స్కాం.
జులై లో లగచర్ల,కంచ గచ్చిబౌళి భూ స్కాం.
ఆగస్టు లో పిజీ మెడికల్ స్కాం
సెప్టెంబర్ లో హిల్ట్ స్కాం
అక్టోబర్ లో పవర్ స్కాం
నవంబర్ లో సింగరేణి స్కాం
డిసెంబర్ లో కెఎల్ఐఎర్ స్కాం
కాంగ్రెస్ పాలనలో వారానికో స్కాం.
తెలంగాణ రైజింగ్ కాదు సింకింగ్.
టామ్ కామ్ గురించి రోజు టామ్ టామ్ చేస్తూ,జపాన్, దక్షిణ కొరియా, జర్మనీ కూడా ప్రభుత్వ ఖర్చులు వైట్ పాస్ పోర్ట్ తో వెళ్లి వచ్చారనీ అన్నారు
తెలంగాణలో 40 లక్షల మంది నిరుద్యోగులున్నారు.
రిజిస్టర్ కాని వాళ్లు ఇంకో 5,10 లక్షల మంది ఉంటారనీ
ఏ ప్రభుత్వం కూడా వంద శాతం ఉద్యోగాలు కల్పించదు.
అందుకే ఇతర దేశాలకు పంపి ఉద్యోగాలిచ్చేందుకు టామ్ కామ్ 2014 లో ఆనాడు కేసిఆర్ ప్రారంభించారు.
బ్రోకర్ల ద్వారా మోసాలు, పాస్ పోర్ట్ సీజ్ చేయడం, ఒక జాబ్ అని చెప్పి ఇంకో జాబ్, వర్కింగ్ వీసా అని చేప్పి విజిటింగ్ వీసా ఇస్తూ మోసం జరిగేదనీ పేర్కొన్నారు
దాని నుండి రక్షణ కల్పించి ప్రభుత్వమే విదేశాలకు పంపాలని ఉద్దేశ్యంతో ఏర్పాటైంది టామ్ కామ్.
కానీ ఇపుడు కాంగ్రెస్ పాలనలో టామ్ కామ్
టామ్ స్కాం గా అయిపోయింది .
జర్మనీ లో టెక్నికల్ ఉద్యోగాలు, వేర్ హౌస్ ఉద్యోగాలు, నర్సింగ్ ఉద్యోగాలు, ఆస్ బిల్డింగ్, మెకాట్రానిక్స్,డ్రైవింగ్ వంటి ఉద్యోగాల కోసం ప్రభుత్వమే టామ్ కామ్ నోటిఫికేషన్, అడ్వర్టైజ్ మెంట్ ఇచ్చిందనీ
ప్రభుత్వాన్ని నమ్మి వందలాది మంది ఆంధ్ర నుండి కూడా వచ్చి జాయిన్ అయ్యారు.
మంత్రి వివేక్ బిజినెస్ క్లాస్ లో జర్మనీ వెళ్లి,స్టార్ హోటల్ లో ఉండి, కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. జపాన్ సౌత్



కొరియాలో కూడా తిరిగొచ్చి నోటిఫికేషన్ ఇచ్చారనీ అన్నారు
ఇది కూడా ఉచితంగా కాదు, ఒక్కొక్కరు 4.1 లక్షలు కట్టాలన్నారు.
హై టెక్ సిటీలో 6 నెలల పాటు, గోతే ఇనిస్టిట్యూట్ సాయంతో జర్మనీ భాష నేర్పించారు. వాస్తవంగా గోతే ఇనిస్టిట్యూట్ జర్మనీ ప్రభుత్వ సాయంతో ఉచితంగా లేదా తక్కువ ఖర్చుతో జర్మనీ భాష నేర్పిస్తుంది.
అభ్యర్థులు చేరిన తర్వాత వారి చేత, క్యాండిడేట్ అగ్రిమెంట్ ఫాం మీద సంతకాలు తీసుకున్నారు. దీని మీద కోవలం ఫేర్ స్ట్రీట్ అనే కంపెనీ పేరు ఉంది. టామ్ కామ్ పేరు లేదు.
ఇక్కడే మోసం జరిగిందనీ ఆరోపించారు
జర్మనీ భాష లో ఎ1,ఎ2 బి1 బి2 లెవల్స్ ఉంటాయి.
జర్మనీ వెళ్లాలంటే బి1 తప్పనిసరి. బి 1 లెవల్ ఎగ్జామ్ స్లాట్ బుక్ చేయడానికి మళ్లీ 20 వేలు కట్టమన్నారనీ
హైదరాబాద్ లో కాకుండా చెన్నై పంపారు. ఖర్చులన్నీ విద్యార్థులే భరించారు.
వందల మంది జాయిన్ అయి బి1 పాస్ అయిన తర్వాత 10 మందిని కూడా జర్మనీకి పంపలేదనీ మండిపడ్డారు
ఒక వ్యక్తి నవీన్ (పేరు మార్పు) జర్మనీ కి వెళ్లిన తర్వాత , అతనికి టెక్నికల్ ఉద్యోగం అని చెప్పి...
బీఫ్,పోర్క్ ,మటన్ కట్ చేయాలని బలవంతం చేశారు. ఇది తట్టుకోలేక ఇండియా తిరిగొచ్చారు.
అతన్ని పంపేటపుడు అతనికి ఇచ్చిన ఆర్డర్ కాపీలో కూడా టామ్ కామ్ పేరు లేదు.
కేవలం ఫేర్ స్ట్రీట్ పేరు మాత్రమే ఉందనీ తెలిపారు
సేల్స్ మెన్ ఉద్యోగం అని చెప్పి, గోదాంలో ఉద్యోగం ఇస్తున్నారు, వివేక్ వెంకటస్వామి గారు తమ పిల్లలతో ఇలాంటి పనులు చేయిస్తారా?
మోసపోయిన అభ్యర్థులు ఇండియాకు అతి కష్టం మీద తిరిగొచ్చి, మా డబ్బు మాకివ్వాలని టామ్ కామ్ ఆఫీస్ కి వెళ్తే... ఫేర్ స్ట్రీట్ ను అడగాలంటున్నారనీ
ఇపుడు పిల్లలు టామ్ కామ్ కు డబ్బులు కట్టి, ఫేర్ స్ట్రీట్ కంపెనీని వెళ్లి ఎలా వాపస్ ఇవ్వమని అడగుతరు?
అసలు ఈ అభ్యర్థులు వివేక్ ను ,రేవంత్ ప్రభుత్వాన్ని నమ్మి వచ్చారు. ఫేర్ స్ట్రీట్ ను నమ్మి రాలేదనీ
కాంగ్రెస్ మంత్రులు కోటి రూపాయలతో బాత్రూం లు కట్టుకోవచ్చు, రేవంత్ రెడ్డి 200 కోట్లతో ఇల్లు కట్టుకోవచ్చు కానీ, పిల్లలకు డబ్బులు వాపస్ ఇవ్వరా?
గతంలో మ్యాజిక్ బిలియన్ కంపెనీ ఉండగా, దాన్ని పక్కకు పెట్టి ఫేర్ స్ట్రీట్ కంపెనీని తెచ్చారనీ ఆరోపించారు
డ్రైవర్ ఉద్యోగాలను కూడా ఎ1 లెవల్ కావాలని చెప్పి , జాయిన్ అయిన తర్వాత బి 1 లెవల్ కావాలంటున్నారు.
ఇలాంటి మోసాలు, బ్రోకర్లు ఉండద్దని టామ్ కామ్ తెస్తే..
కాంగ్రెస్ ప్రభుత్వమే నేరుగా మోసం చేస్తుంది.
రేవంత్ రెడ్డి పేగులు మెడల వేసుకొనుడు, బోటి కొట్టుడు లాగా పిల్లలను అలా తయారు చేయాలని చూసాతున్నారన్నర్ రేవంత్ రెడ్డి సౌత్ కొరియా వెళ్లి తన సతీమణి పేరు మీద గీతా హ్యుందాయ్ షేర్ల లు తెచ్చుకున్నరు. కానీ పిల్లలకు ఏం ఇవ్వడం లేదనీ
కార్మిక శాఖలో 150 కోట్ల ఇన్సురెన్స్ కుంభకోణం.
ట్రయల్ బ్లెజర్ కంపెనీకి కాంట్రాక్టు ఇచ్చి దోపిడీకి పాల్పడ్డారు.
బతికున్న వారిని చనిపోయారని చెప్పి, ఫేక్ ఎఫ్ఐఆర్ లు అప్ లోడ్ చేసి లక్షల రూపాయలు దోచుకున్నరనీ
ఇంత జరిగినా మంత్రి వివేక్ పోలీస్ స్టేషన్ లో ఎందుకు కేసు పెట్టలేదు? ఫేక్ ఎఫ్ఐఆర్ ల మీద.
కార్మిక శాఖ స్కాంలకు చిరునామాగా మారిందనీ
అసలు మీకు ఏం కావాలో, ఎంత కావాలో చెప్పండి, బడ్జెట్ లో కేటాయించి ప్రజల నుండి నేరుగా వసూలు చేసుకోండి. కానీ ఇలా మోసం చేయకండి.
తను ఏజెన్సీ ఎవరిది?
కార్మిక శాఖలో ఎక్కడ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కావాలన్నా.. తను ఏజెన్సీ నుండే తీసుకోవాలని మంత్రి కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారన్నారు
తను ఏజెన్సీ మంత్రి గారి ఇలాకా అని తెలిసింది.
ఏజెన్సీ పూర్వపరాలు తెలియకుండా, అనుభవం లేకుండా ఎలా కాంట్రాక్టు ఇస్తారు? మిగతా ఏజెన్సీలకు ఎందుకు ఇవ్వరు?
దీని మీద మంత్రి నుండి ఎలాంటి స్పందన లేదనీ
పేద బిడ్డల నుండి డబ్బులు తీసుకున్నారు.
అన్నీ వాపస్ ఇవ్వాలి.
ఫేర్ స్ట్రీట్ మీద కేసులు పెట్టాలి.
విద్యార్థులను బెదిరిస్తున్న ఉద్యోగులపై కేసు పెట్టాలి.
వివేక్, రేవంత్ బహిరంగ క్షమాపణ చెప్పాలనీ డిమాండ్ చేశారు
ప్రభుత్వం వద్ద డబ్బు లేకపోతే, వివేక్ వెంకట స్వామి తన 10 వేల కోట్ల విశాఖ ఇండస్ట్రీస్ కంపెనీ నుండి అయినా చెల్లించాలి.
ఇలా నిరుద్యోగులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ను గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓట్లకు వచ్చినపుడు నిరుద్యోగులు నిలదీయండన్నారు
జాబ్ క్యాలెండర్ పోయి, స్కాం క్యాలెండర్ వచ్చింది.
బాధితులందరి తరపున న్యాయం జరిగే వరకు బిఆర్ఎస్ తరపున పోరాడుతం. అనీ
ప్రభుత్వం మీద చీటింగ్, క్రిమినల్ బ్రీత్ ఆఫ్ ట్రస్ట్, వినియోగదారుల ఫోరం లో కేసులు పెడుతం.
నిజంగా ఉద్యోగాలు ఇస్తే వారి వివరాలు బయట పెట్టాలి. ఎవరికి ఇచ్చారు,ఏం ఉద్యోగం ఇచ్చారు, ఏ దేశంలో ఇచ్చారో తెలపాలి.
కొండా సురేఖ బేషరతుగా, బహిరంగంగా క్షమాపణ చెప్పాలి.
ఇది తెలంగాణ ప్రజల ఇమేజ్ ని దెబ్బతీయడం. మహిళలందరికీ అవమానకరం.
509 ఐపిసి ప్రకారం నేరం. చింతిస్తున్నా, అలా అనకుండా ఉండాల్సింది అంటే సరిపోదు.
(ప్రెస్ మీట్లో తుంగబాలు ,నారాయణ,రఘురాం ,అరుణ ,యాదయ్య గౌడ్ పాల్గొన్నారు)

పోలీస్ అమరుల స్మరణలో.. రక్తదాన మహోద్యమం

నగర కమిషనరేట్ పరిధిలోని 38 కేంద్రాల్లో మెగా శిబిరాలు
సీపఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో ప్రారంభించిన డీజీపీ సీవీ ఆనంద్

హైదరాబాద్ అక్టోబర్ 29 జన తెలంగాణ

విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల మహోన్నత త్యాగాలకు నివాళిగా హైదరాబాద్ సిటీ పోలీస్ గురువారం మెగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసింది. రోడ్డు ప్రమాదాల క్షతగాత్రులు, తలసేమియా చిన్నారులు, క్యాన్సర్ రోగుల అత్యవసర చికిత్సలకు అండగా నిలిచేందుకు నగరవ్యాప్తంగా 38 కేంద్రాల్లో ఈ బృహత్తర కార్యక్రమాన్ని తలపెట్టింది. సుమారు 30 బ్లడ్ బ్యాంకుల సహకారంతో దాదాపు 5,700 యూనిట్ల రక్తాన్ని సేకరించాలని లక్ష్యంగా నిర్దేశించుకుని ఈ శిబిరాలను కొనసాగిస్తోంది.
ఇందులో భాగంగా పేట్లబురుజులోని సీఏఆర్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన కేంద్రాన్ని రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్, ఐపీఎస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బందితో పాటు నగర పౌరులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.
కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డీజీపీ సీవీ ఆనంద్, ఐపీఎస్ మాట్లాడుతూ.. అక్టోబరు 21 నుంచి 31 వరకు అమరవీరుల స్మరణార్థం రాష్ట్రవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సమాజ రక్షణ కోసం పండుగలు, సెలవులను సైతం విడిచిపెట్టి పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం త్యాగనిరతి చాటుకుంటున్నారని కొనియాడారు. ప్రాణదానంతో



సమానమైన రక్తదానాన్ని ఉద్యమంలా చేపట్టి, సేకరించిన రక్తాన్ని ప్రభుత్వ ఆసుపత్రులకు అందించడం ఎంతో అభినందనీయమన్నారు. ముఖ్యంగా తలసేమియా బాధితులకు, ప్రమాదాల్లో గాయపడిన వారికి ఈ రక్తం సంజీవనిలా ఉపయోగపడుతుందన్నారు. ఇదే సమయంలో రక్తదానం, అవయవదానంపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరిగేలా ప్రైవేటు ఆసుపత్రులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.
నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, ఐపీఎస్ మాట్లాడుతూ.. అమరుల త్యాగాలను స్మరిస్తూ వారికి నిజమైన నివాళి అర్పించాలనే సంకల్పంతోనే కమిషనరేట్ పరిధిలో పెద్దఎత్తున ఈ శిబిరాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ మహత్కార్యానికి సహకరించిన ఉస్మానియా, గాంధీ, నిమ్స్, కింగ్ కోఠి, నిలోఫర్, ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్స్, చిరంజీవి బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులకు, అలాగే రెడ్ క్రాస్, తలసేమియా ఫౌండేషన్, రోటరీ, లయన్స్ క్లబ్ వంటి స్వచ్ఛంద సంస్థలకు, రక్తదాతలకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ ఇటువంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో అడిషనల్ సీపీ (క్రైమ్) ఎం. శ్రీనివాసులు ఐపీఎస్ ,అడిషనల్ సీపీ (లా అండ్ ఆర్డర్) తప్సీర్ ఇక్బాల్ ఐపీఎస్, , జాయింట్ సీపీ (ట్రాఫిక్) జోయల్ డేవిస్ ఐపీఎస్, డీసీపీ (సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్) ఆర్. వెంకటేశ్వర్లు ఐపీఎస్, రాహుల్ హెగ్డే ఐపిఎస్ డిసిపి ట్రాఫిక్, విమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ లావణ్యానాయక్ జాదవ్ గారితో పాటు అన్ని జోన్ల డీసీపీలు, ఇతర అధికారులు, బ్లడ్ బ్యాంకులకు చెందిన వైద్యులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

వేధింపులను ప్రశ్నించండి.. వివక్షను ఎదిరించండి

- మహిళల భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి
- 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమంలో డిజి చారు సిన్హా

హైదరాబాద్, అక్టోబరు 29: జన తెలంగాణ

మహిళల భద్రత కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని మహిళా భద్రతా విభాగం డిజి చారు సిన్హా పేర్కొన్నారు. వేధింపులు, వివక్ష వంటి అనుచిత ప్రవర్తనను గుర్తించి ప్రశ్నించే ధైర్యాన్ని యువత అలవరచుకోవాలని సూచించారు. తెలంగాణ పోలీసు మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో గురువారం 'స్టాండ్ విత్ హర్' ప్రచార కార్యక్రమంలో భాగంగా రెండు రోజుల శిక్షకుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ కార్యక్రమానికి ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య డాక్టర్ కుమార్ మొలుగారం, డిజి చారు సిన్హా మహిళా భద్రతా విభాగం శిక్షణ, కంటెంట్ అభివృద్ధి విభాగం అధిపతి ఆసియా షెర్వాణి హాజరయ్యారు. రాష్ట్రంలోని వివిధ డిగ్రీ కళాశాలలకు చెందిన అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.
సమాజంలో మార్పు రావాలి
మహిళల భద్రతకు చట్టాల అమలు ఒక్కటే సరిపోదని, ప్రజల ఆలోచనా విధానం, సామాజిక దృక్పథం, రోజువారీ ప్రవర్తనలోనూ మార్పు రావాలని డిజి పేర్కొన్నారు. ముఖ్యంగా యువకులు మహిళల పట్ల గౌరవభావంతో మెలగాలని, లింగ వివక్ష, వేధింపులను ప్రోత్సహించే ధోరణులను వ్యతిరేకించాలని సూచించారు. పరస్పర గౌరవం, సమ్మతి, వ్యక్తిగత హద్దులు, సమానత్వంపై అవగాహన పెంపొందించుకోవాలని చెప్పారు.
మహిళలకు సురక్షిత వాతావరణం
విశ్వవిద్యాలయాల్లో అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ సురక్షితమైన విద్యా వాతావరణాన్ని ఏర్పరచాల్సిన అవసరం ఉందని ఉపకులపతి కుమార్ మొలుగారం అన్నారు. విశ్వవిద్యాలయంలో సుమారు 40 శాతం మంది అధ్యాపకులు మహిళలేనని తెలిపారు. 1,500 మంది మహిళలు నివసించేలా ప్రత్యేక బహుళ అంతస్తుల వసతి గృహాల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.
ఆరు నెలల్లో 2,000 మందికి అవగాహన
ఈ నెల 30వ తేదీవరకు జరిగే శిక్షణ కార్యక్రమంలో నాలుగు బ్యాచ్‌లుగా 250 మందికి పైగా విద్యార్థులు, అధ్యాపకులకు శిక్షణ ఇస్తారు. వీరు తమ కళాశాలల్లో ఇతరులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. తద్వారా వచ్చే ఆరు నెలల్లో 2,000 మందికి పైగా ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.
శిక్షణలో చురుగ్గా వినడం, ఇతరుల భావాలను అర్థం చేసుకోవడం, సమర్థంగా మాట్లాడటం, క్లిష్టమైన అంశాలపై చర్చలను నిర్వహించడం వంటి నైపుణ్యాలను నేర్పిస్తారు. వీటి ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బృందంగా పనిచేసే సామర్థ్యం, సమస్యలను విశ్లేషించే నైపుణ్యాలు పెంపొందుతాయి. మహిళల భద్రత, గౌరవం, సమానత్వం, పరస్పర సమ్మతిపై అవగాహనను కార్యాచరణగా మార్చి, సురక్షితమైన సమాజ నిర్మాణానికి కృషి చేయడమే 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమం లక్ష్యంగా డిజి పేర్కొన్నారు.

హనుమాన్ నగర్ సబ్‌స్టేషన్‌లో 8 ఎంవీఏ నుంచి 12.5 ఎంవీఏకు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యం పెంపు

సరూర్‌నగర్ సర్కిల్ (హనుమాన్ నగర్)
12,000కు పైగా విద్యుత్ కనెక్షన్లకు మెరుగైన సరఫరా -- బండ్లగూడ, ఆటోనగర్ సబ్‌స్టేషన్లకు అదనపు బ్యాకప్ సామర్థ్యం

హైదరాబాద్ అక్టోబర్ 29 జన తెలంగాణ



వినియోగదారులకు నాణ్యమైన, విశ్వసనీయ విద్యుత్ సరఫరా అందించడంతో పాటు విద్యుత్ మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో టీజీఎస్‌పీడీసీఎల్ సరూర్‌నగర్ సర్కిల్ పరిధిలోని 33/11 కేవీ హనుమాన్ నగర్ సబ్‌స్టేషన్‌లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్-1 సామర్థ్యాన్ని 8 ఎంవీఏ నుంచి 12.5 ఎంవీఏకు పెంచారు. నూతన 12.5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను అక్టోబర్ 29న విజయవంతంగా ఛార్జ్ చేశారు.
ఈ సామర్థ్య పెంపుతో హనుమాన్ నగర్, రాక్ టౌన్, కో-ఆపరేటివ్ బ్యాంక్ కాలనీ, లక్ష్మీ నరసింహస్వామి కాలనీ, సాయిరాం హిల్స్, బాలాజీ ఎన్‌క్లేవ్, గ్రీన్ ఫీల్డ్ కాలనీ, సాయిరాం నగర్, రాక్ హిల్స్, లక్ష్మీ నగర్ కాలనీ, నాగార్జున కాలనీ, శ్రీనివాస కాలనీ తదితర ప్రాంతాల్లోని 12,000కు పైగా విద్యుత్ కనెక్షన్లకు మెరుగైన వోల్టేజీతో పాటు మరింత విశ్వసనీయమైన విద్యుత్ సరఫరా అందనుంది.
అంతేకాకుండా, బండ్లగూడ, ఆటోనగర్ సబ్‌స్టేషన్లకు అదనపు బ్యాకప్ లోడ్ నిర్వహణ సామర్థ్యం అందుబాటులోకి రానుంది. అత్యవసర పరిస్థితుల్లో విద్యుత్ లోడును సమర్థంగా నిర్వహించేందుకు, సరూర్‌నగర్ డివిజన్‌లోని బండ్లగూడ, ఆటోనగర్ సెక్షన్ల పరిధిలో విద్యుత్ సరఫరా విశ్వసనీయతను మరింత మెరుగుపరిచేందుకు ఈ చర్య దోహదపడుతుంది.
ఈ కార్యక్రమంలో సరూర్‌నగర్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ ఎన్. లక్ష్మీనారాయణ డివిజనల్ ఇంజినీర్ (ఆపరేషన్స్) పర్వత్ అలీ గారు, డివిజనల్ ఇంజినీర్ (వీ=) హైమానంద్ గారు, డివిజనల్ ఇంజినీర్ (లైన్స్) కైలాష్ గారితో పాటు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

21 సర్కిళ్లలో బస్తీబాట కార్యక్రమాలు

విద్యుత్ నిర్వహణ పనులు, వినియోగదారులకు అవగాహన, వ్యవసాయ విద్యుత్ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

హైదరాబాద్ అక్టోబర్ 29 జన తెలంగాణ



టీజీఎస్‌పీడీసీఎల్ పరిధిలోని 21 సర్కిళ్లలో నేడు నిర్వహించిన ప్రజాబాట--బస్తీబాట కార్యక్రమాల్లో భాగంగా అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి విద్యుత్ నిర్వహణ పనులు చేపట్టారు. దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, డీటీఆర్‌ల మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు, లూజ్ లైన్లకు స్పేసర్ల ఏర్పాటు వంటి పనులతో పాటు వినియోగదారుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు.
బాలానగర్‌లో 100 కేవీఏ డీటీఆర్ సామర్థ్యాన్ని 315 కేవీఏకు పెంచి దీర్ఘకాలిక లో-వోల్టేజ్ సమస్యను పరిష్కరించారు. హనుమాన్‌నగర్ సబ్‌స్టేషన్‌లో పీటీఆర్ సామర్థ్యాన్ని 8 ఎంవీఏ నుంచి 12.5 ఎంవీఏకు పెంచి అందుబాటులోకి తీసుకొచ్చారు.
పలు గ్రామాల్లో రైతులతో అధికారులు సమావేశమై రబీ సీజన్‌లో ఎల్‌నినో ప్రభావం, విద్యుత్ పొదుపు, వ్యవసాయ విద్యుత్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ సరఫరా నాణ్యతను మెరుగుపరచడం, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు 'శ్రీకృష్ణ సదర్ సమ్మేళనం' ఆహ్వాన పత్రిక అందజేత

హైదరాబాద్ అక్టోబర్ 29 జన తెలంగాణ



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను ఆయన నివాసమైన ప్రజాభవన్‌లో 'శ్రీకృష్ణ సదర్ సమ్మేళనం' ఉత్సవ కమిటీ సభ్యులు గురువారం కలిశారు. ఈ సందర్భంగా నవంబర్ 4న జరగనున్న సదర్ సమ్మేళన ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ?నవంబర్ 4వ తేదీన లోయర్ ట్యాంక్‌బండ్ వద్దగల ఎన్టీఆర్ స్టేడియంలో ఉదయం 11:00 గంటల నుంచి రాత్రి 7:30 గంటల వరకు యాదవ సోదరుల ఆధ్వర్యంలో ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు డిప్యూటీ సీఎంకు వివరించారు. ?ఉప ముఖ్యమంత్రిని కలిసిన వారిలో మాజీ ఎంపీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్, ఉత్సవ కమిటీ సభ్యులు కార్పొరేటర్ శంకర్ యాదవ్, పాండు యాదవ్, ప్రసాద్ యాదవ్, ప్రవీణ్ యాదవ్, రాజేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

వెస్ట్ బెంగాల్ కి చెందిన నిందితుడి అరెస్ట్..

హైదరాబాద్ అక్టోబర్ 29 జన తెలంగాణ



ఆగస్ట్ 11న నమోదైన కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న సాయిధూర్ రెహమాన్ అనే వ్యక్తి వెస్ట్ బెంగాల్లో ఉన్నాడనే సమాచారం మేరకు తెలంగాణ నుంచి వెళ్లిన ఎక్సైజ్ బృందం స్థానిక పోలీసుల సహాయంతో అరెస్ట్ చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న షాహిదుర్ రహమాన్ ను అరెస్టు చేయాలని సైబరాబాద్ డిప్యూటీ కమిషనర్ జె.హరికిషన్ ఆదేశాల మేరకు సాయిరాం ఏఈఎస్ ట్రైనింగ్ పటాన్చెరు ఎస్సై ఫయాజ్ మరో ముగ్గురు కానిస్టేబుల్ కలిసి వెస్ట్ బెంగాల్ కి వెళ్లి ముషీరాబాద్ డిస్టిక్ లోని పరక్కా గ్రామంలో షాహదూర్ రెహమాన్ ను స్థానిక పోలీసుల సహాయంతో అరెస్టు చేశారు. వెస్ట్ బెంగాల్ నుంచి నిందితున్ని తీసుకువచ్చి స్థానికంగా నమోదైన 51/ 2026 కేసులో రిమాండ్ చేస్తామని శంషాబాద్ ఈఎస్ రాధాకృష్ణారెడ్డి తెలిపారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శుక్రవారం అక్టోబర్ 30, 2026

మైనారిటీల అభివృద్ధికి, సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత :దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

- మైనారిటీ మహిళల ఆర్థిక స్వావలంబనకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట
- ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా ముస్లిం సోదరీమణులకు కుట్టు మిషన్ల పంపిణీ



మైనారిటీ మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి, తమ కాళ్లపై తాము నిలబడాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణం సాయిశివ ఫంక్షన్ హాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ, తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో లిఇందిరమ్మ మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మైనారిటీ సోదరీమణులకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగడమే లక్ష్యం

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే సొంత నిధులతో ముస్లిం సోదరీమణులకు కుట్టు మిషన్లు అందజేశామని గుర్తుచేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిన ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా మరోసారి మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు కుట్టు పనుల ద్వారా ఉపాధి పొందుతూ కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవాలని సూచించారు.

మైనారిటీల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత

దేవరకొండ నియోజకవర్గంలోని ముస్లిం మైనారిటీలతో పాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తామని, అన్ని రంగాల్లో వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో మసీదుల ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించామని పేర్కొన్నారు.

కబరస్తాన్‌కు ప్రహరీ గోడ.. బజార్లలో సీసీ రోడ్లు

దేవరకొండ పట్టణంలోని ముస్లిం సోదరులకు చెందిన కబరస్తాన్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పట్టణంలోని ముస్లిం బజార్లతో పాటు అన్ని వర్గాల ప్రజలు నివసించే ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నామని, ఇంకా అవసరమైన ప్రాంతాల్లో కూడా రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

బాలికల పాఠశాలలో ఉర్దూ మీడియం బోధనకు చర్యలు

దేవరకొండ బాలికల పాఠశాలలో ఉర్దూ మీడియం విద్యార్థినులకు నాణ్యమైన విద్య అందించేందుకు



ఉపాధ్యాయినులను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బాలు నాయక్ తెలిపారు. మైనారిటీ విద్యార్థినులకు విద్యా అవకాశాలు మెరుగుపడేలా కృషి చేస్తామని, వారి భవిష్యత్తుకు అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మైనారిటీ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం, విద్యా సదుపాయాలను మెరుగుపరచడం, మౌలిక వసతులు అభివృద్ధి చేయడం వంటి అంశాల్లో నిరంతరం కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మహమ్మద్ రయీస్, ఆలంపల్లి నర్సింహా, హనుమంతు వెంకటేష్ గౌడ్, దూదిపాలా వేణుధర్ రెడ్డి, లోకసాని శ్రీధర్ రెడ్డి, ముచ్చర్ల గిరి, మహమ్మద్ నజీరోద్దీన్, అన్ని మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ కోటాలో అమరవాది లక్ష్మీనారాయణకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలి

- మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు బిక్కుమాండ్ల శ్రీనివాసులు

రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని స్వాతంత్ర సమరయోధులు వెల్దండ తొలి సర్పంచ్ బిక్కుమాండ్ల ముత్యాలు గారి మనవడు ఆర్యవైశ్య సంఘము నాయకుడు బిక్కుమాండ్ల శ్రీనివాసులు రాష్ట్ర ప్రభుత్వానికి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. అమరావది లక్ష్మీనారాయణ ఆర్యవైశ్య సంఘానికి ఉమ్మడి రాష్ట్రంలో అధ్యక్షుడిగా పని చేశారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆర్యవైశ్యుల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని శ్రీనివాసులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా నేటికీ కొనసాగుతున్నారని నిరుపేద ఆర్యవైశ్యుల కుటుంబాలను గుర్తించి విద్యాపరంగా, ఆర్థికపరంగా వారిని ఆదుకుంటున్నారని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రోశయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఐ స్ సదన్ కార్పొరేటర్ గా కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి అమరవాది లక్ష్మీనారాయణ స్వల్ప ఓట్లతో ఓటమిపాలయ్యారని, నాటినుండి కాంగ్రెస్ పార్టీకి లక్ష్మీనారాయణ సేవలందిస్తున్నారని శ్రీనివాసులు పేర్కొన్నారు. కావున ఇప్పటికైనా కాంగ్రెస్ అధిష్టానం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమరవాది లక్ష్మీనారాయణ చేస్తున్న సేవలను గుర్తించి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా



నామినేట్ చేసి ఆర్యవైశ్యులకు తగిన న్యాయం చేయాలని బిక్కుమండ్ల శ్రీనివాసులు ముఖ్యమంత్రి కి కాంగ్రెస్ పార్టీకి విజ్ఞప్తి చేశారు

ఎల్‌నినో ప్రభావంతో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి: దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో దేవరకొండ నియోజకవర్గంలోని ఏ గ్రామంలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. గురువారం అధికారులతో సమీక్ష నిర్వహించి, తాగునీటి సరఫరాపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు నిరంతర



తాగునీటి సరఫరా అందించడమే లక్ష్యంగా అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని స్పష్టం చేశారు.

విజిలెన్స్ వారోత్సవం -- 2026 సందర్భంగా అవినీతి నిర్మూలనపై అవగాహన కార్యక్రమం





విజిలెన్స్ వారోత్సవం -- 2026 సందర్భంగా, అక్టోబర్ 26 నుండి నవంబర్ 1 వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా "ప్రోబిటీ ఫర్ ప్రాస్పెరిటీ "సత్యనిష్ఠతో సమృద్ధి" అనే నినాదంతో కలెక్టరేట్ కార్యాలయం, మహబూబాబాద్ జిల్లాలో అవినీతి నిర్మూలన, నిజాయితీ, పారదర్శకత మరియు నైతిక విలువల ప్రాముఖ్యతపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ), వరంగల్ రేంజ్ డీఎస్పీ శ్రీ పి. సాంబయ్య అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా పాల్గొన్న అధికారులతో "అవినీతికి దూరంగా ఉంటూ, విధి నిర్వహణలో నిజాయితీ, నిబద్ధత, పారదర్శకత పాటిస్తామని, అవినీతి రహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని" ప్రతిజ్ఞ చేయించారు.

ప్రభుత్వ ఉద్యోగులు తమ విధులను నిజాయితీతో, నిష్పక్షపాతంగా, బాధ్యతాయుతంగా నిర్వహించాలని, ప్రభుత్వ అధికారాలను వ్యక్తిగత ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేయరాదని తెలిపారు. అవినీతి వల్ల ప్రజాధనం దుర్వినియోగం కావడమే కాకుండా, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజాసేవలు మరియు ప్రభుత్వ వ్యవస్థలపై ప్రజల విశ్వాసం దెబ్బతింటుందని వివరించారు.

ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేస్తే తెలంగాణ (ఏసీబీ) టోల్ ఫ్రీ నంబర్ 1064 కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అవినీతి రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ప్రభుత్వ ఉద్యోగి, ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నిజాయితీ మరియు నైతిక విలువలను పాటిస్తూ దేశ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు.

అవినీతిని నివారించడంలో పారదర్శకమైన పరిపాలన, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, ఆకస్మిక తనిఖీలు మరియు ఫిర్యాదులపై సత్వర చర్యలు కీలకమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో శ్రీ కె.అనిల్ కుమార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ), మహబూబాబాద్, శ్రీ పురుషోత్తం, (సీఈవో) జడ్పీ, శ్రీ శ్రీనివాస్, (చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్) శ్రీ గణేష్, రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో), తొర్రూరు, అలాగే జిల్లాలోని తహసీల్దార్లు, (ఎంపీడీవో)లు మరియు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

"నిజాయితీ ప్రతి ఒక్కరి బాధ్యత -- అవినీతి రహిత సమాజమే మన లక్ష్యంబి

కాషాయ కండువా కప్పుకున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు

- శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరికలు



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దామేరా గ్రామానికి చెందిన కందికొండ కోటిలింగం, పాండ్రాల సదానందం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నుంచి భారతీయ జనతా పార్టీలో చేరారు. మండల అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ బీజేపీ రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో వారికి కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ, బీజేపీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.గ్రామ స్థాయిలో పార్టీ కార్యకలాపాలను విస్తరించడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు అల్లి కుమార్, చిదురల వెంకటేష్, ఉపాధ్యక్షుడు అంబీర్ శ్రీనివాస్, దామేరా శక్తి కేంద్ర ఇన్‌చార్జి ఠాకూర్ శాంసింగ్, సాతూరి ప్రభాకర్, చల్ల రవీందర్ రెడ్డి, మంతుర్తి సమ్మయ్య, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ పండ్రాల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న అధికారుల తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం: కే. బాబురామ్ నాయక్

- పాఠశాల బోధనా సమయాల్లో రిఫ్రైర్మెంట్ వేడుకలు, బలవంతపు వసూళ్లు
- రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ సొసైటీ



రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన బాధ్యత కలిగిన అధికారులే, తమ స్వార్థం కోసం నిబంధనలను గాలికి వదిలి విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టిస్తున్నారని రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ సొసైటీ ఫౌండర్ & జాతీయ అధ్యక్షులు కే. బాబురామ్ నాయక్ తీవ్రంగా ఖండించారు. నేరేడుగొమ్ము మండల విద్యాశాఖ అధికారి తాటికొండ బ్రహ్మచారి ఉద్యోగ విరమణ వేడుకల పేరుతో జరుగుతున్న అరాచకాలు, బలవంతపు వసూళ్ల పర్వంపై ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, పాఠశాల వేళల్లో చదువు చెప్పాల్సిన బడులను వేడుకల అడ్డాలుగా మార్చడం అత్యంత దుర్మార్గమని స్పష్టం చేశారు.

ఒకవైపు ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుంటే, నేరేడుగొమ్ము మండలంలో మాత్రం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. మండల విద్యాశాఖ అధికారి తాటికొండ బ్రహ్మచారి మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తూల శ్రీనివాసులు ఆధ్వర్యంలో విద్యా ప్రణాళికను, విద్యా హక్కు చట్టం నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తున్నారు. ముఖ్యంగా పాఠశాల పనివేళల్లో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులను కూడా తరగతులకు దూరం చేసి ఇలాంటి సన్మాన సభలు నిర్వహించడం ఏమాత్రం మంచి పద్ధతి కాదు. బోధనా సమయాన్ని పూర్తిగా విద్యార్థుల చదువుకోసం కేటాయించాల్సింది పోయి, బడి వేళల్లో అందరినీ ఉత్సవాలకు తరలించడం ద్వారా విద్యార్థుల ప్రాథమిక హక్కులను మరియు భవిష్యత్తును కాలరాయడమే అవుతుంది. విద్యను అందించాల్సిన దేవాలయాలు లాంటి బడులను వ్యక్తిగత సన్మానాలకు వేదికలుగా మలచడం విద్యా వ్యవస్థకే తీరని కళంకం.

ఇది కేవలం సన్మాన వేడుక మాత్రమే కాకుండా, కిందిస్థాయి ఉపాధ్యాయులపై జరుగుతున్న తీవ్రమైన ఆర్థిక దోపిడీ అని ఆయన విమర్శించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉపాధ్యాయులపై తీవ్ర ఒత్తిడి తెచ్చి బలవంతంగా వసూళ్లకు పాల్పడుతూ.. ప్రాథమిక పాఠశాలల నుండి వెయ్యి రూపాయలు (ఒక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలో ఈ బలవంతపు వసూళ్ల డబ్బులు జమ చేయడం గమనించదగిన విషయం), ప్రాథమికోన్నత పాఠశాలల నుండి పదిహేను వందల రూపాయలు, ఉన్నత పాఠశాలలు మరియు ఆశ్రమ పాఠశాలల నుండి రెండు వేల రూపాయలు చొప్పున వసూలు చేస్తున్నారు. అంతేకాకుండా, మోడల్ పాఠశాల నుండి బియ్యం, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం నుండి చికెన్ రూపంలో వసూళ్లు చేయడం చూస్తుంటే ఇక్కడ చట్టాలు నడుస్తున్నాయా లేక అధికారుల దౌర్జన్యాలు నడుస్తున్నాయా అనే తీవ్రమైన సందేహం కలుగుతోంది. ప్రభుత్వ ఉద్యోగులను, ఉపాధ్యాయులను ఈ విధంగా వేధింపులకు గురిచేసి వసూళ్లు చేయడం సేవా నిబంధనల ప్రకారం నేరం మరియు అవినీతి నిరోధక చట్టం కిందకు వస్తుంది.

సమాజానికి మార్గదర్శనం చేయాల్సిన బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న మండల విద్యాశాఖ అధికారి తాటికొండ బ్రహ్మచారి మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తూల శ్రీనివాసులు ఇటువంటి అక్రమాలకు పాల్పడటాన్ని మా సొసైటీ తీవ్రంగా ఖండిస్తోంది. ఇలాంటి పద్ధతులు ఏమాత్రం మంచివి కావు, వ్యవస్థను నాశనం చేసే ఇలాంటి అధికారులను ఉపేక్షించడం వల్ల భవిష్యత్తు తరాల విద్యార్థుల జీవితాలు అంధకారంలోకి వెళ్తాయి.

కాబట్టి, ప్రభుత్వం మరియు విద్యాశాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి.. పాఠశాల పనివేళల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులతో నిబంధనలకు విరుద్ధంగా సన్మాన సభలు నిర్వహించి, ఉపాధ్యాయులపై ఒత్తిడి తెచ్చి ఒక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుని ఖాతాలో డబ్బులు జమ చేయిస్తూ బలవంతపు వసూళ్లకు పాల్పడిన మండల విద్యాశాఖ అధికారి తాటికొండ బ్రహ్మచారి మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తూల శ్రీనివాసులులపై తక్షణమే సస్పెన్షన్ వేటు వేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి. ఈ బలవంతపు వసూళ్లు, బ్యాంకు ఖాతాల లావాదేవీలు మరియు సరుకుల సేకరణపై జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులైన అందరిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి. ఈ అక్రమ తంతును మరియు వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న తీరును మార్చుకోకపోతే, బాధితులైన ఉపాధ్యాయులను కలుసుకొని, మా సొసైటీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ప్రజాస్వామ్యయుత మరియు చట్టపరమైన ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరిస్తున్నాము.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

- బి ఆర్ ఎస్ యువ నాయకులు ఆరెపల్లి సతీష్



వరంగల్/ ఖమ్మం/ నల్లగొండ ఉమ్మడి జిల్లాల పరిధిలోని అర్హులైన పట్టభద్రులందరూ (గ్రాడ్యుయేట్లు) రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం తమ ఓటు హక్కును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అమనగల్ బి ఆర్ ఎస్‌యువ నాయకులు ఆరెపల్లి సతీష్ అన్నారు ప్రజాస్వామ్యంలో భాగస్వామ్యం కావడానికి విద్యావంతుల గలాన్ని వినిపించడానికి ఇది ఒక గొప్ప అవకాశం అని ప్రభుత్వ,ప్రైవేటు ఉద్యోగులు,నిరుద్యోగులు, యువ పట్టభద్రులు, మేధావులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని గడువు ముగిసే లోగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, మీ స్నేహితులు, కుటుంబ సభ్యుల్లోని పట్టబద్దరు అందరిచేత నమోదు చేయించాలని ప్రజాస్వామ్య బలోపేతంలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆరెపల్లి సతీష్ తెలిపారు!

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శుక్రవారం అక్టోబర్ 30, 2026

విడవలూరు టీడీపీ కంచుకోట అని మరోసారి నిరూపించండి: ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు భారీ మెజారిటీ అందించండి 'చెప్పాం. చేస్తున్నాం' ప్రచారంలో భాగంగా విడవలూరు మండలంలోని ఏడు గ్రామాల్లో పర్యటన

గ్రామాల అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించండి నాయకుడు ఒక్కరే గ్రూపు రాజకీయాలకు తావులేదు: టీడీపీ శ్రేణులకు పిలుపు

విడవలూరు మండలం తెలుగుదేశం పార్టీకి కంచుకోట అని మరోసారి నిరూపిస్తూ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పిలుపునిచ్చారు. అందరికీ మంచి జరగాలంటే మరోసారి కూటమికి మద్దతు తెలపాలని కోరారు. 'చెప్పాం.. చేస్తున్నాం' ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం విడవలూరు మండలంలోని రామతీర్థం, రామచంద్రాపురం, పెద్దపాళెం, గాదెలదిన్నె, వావిళ్ల, దంపూరు, చౌకచర్ల గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. గ్రామాల అభివృద్ధి మరింత వేగంగా కొనసాగాలంటే స్థానిక సంస్థల్లోనూ కూటమి అభ్యర్థులకు ప్రజలు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

కూటమి అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటి ప్రచారం

విడవలూరు జడ్పీటీసీ అభ్యర్థి చౌటూరు వెంకట శేషమ్మతో పాటు రామతీర్థం ఎంపీటీసీ అభ్యర్థి శ్రీహరికోట గోపీ, రామచంద్రాపురం అభ్యర్థి కోడూరు విజయమ్మ, పెద్దపాళెం అభ్యర్థి రామలక్ష్మి, గాదెలదిన్నె--వరిణి--దండిగుంట అభ్యర్థి కరిష్మా, వావిళ్ల అభ్యర్థి వెంకట ప్రసాద్, దంపూరు అభ్యర్థి నగిరిపాటి లావణ్య, చౌకచర్ల అభ్యర్థి కొల్లు పుష్పలతకు మద్దతుగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ప్రజలను నేరుగా కలుసుకుని కూటమి అభ్యర్థులకు మద్దతు తెలపాలని కోరారు. అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని, విడవలూరు మండలంలో పార్టీ బలాన్ని మరోసారి చాటాలని



పిలుపునిచ్చారుసంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాల న

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యతనిస్తూ పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సక్రమంగా లేకపోయినా, గత రెండున్నరేళ్లలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు తీసుకొచ్చి మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టామని తెలిపారు. పలు గ్రామాల్లో రహదారులు, సీసీ డ్రెయిన్లు, ఇతర అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని, స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయిన వెంటనే ఆయా పనులను ప్రారంభిస్తామని వెల్లడించారు. గ్రామాల్లో కొనసాగుతున్న జల్ జీవన్ మిషన్ పనులు పూర్తయితే తాగునీటి సమస్య పరిష్కారానికి మరింత దోహదపడుతుందని పేర్కొన్నారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం

డెల్టా ప్రాంతమైన కోవూరు నియోజకవర్గంలో రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. రైతులకు సకాలంలో ఎరువులు, సాగునీరు, విద్యుత్ అందేలా చర్యలు తీసుకోవడంతో గత సీజన్‌లో పంటలు సమృద్ధిగా పండాయని, రైతులు మెరుగైన ఫలితాలు సాధించారని తెలిపారు. రైతులు తమ పొలాలకు సులభంగా చేరుకునేలా లింక్ రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కోవూరు నియోజకవర్గాన్ని అవినీతి రహితంగా, అభివృద్ధికి చిరునామాగా తీర్చిదిద్దుతామని ఎన్నికల ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తున్నామని స్పష్టం చేశారు.

గుంతలు వెంటనే పూడ్చండి నిధులు రాగానే రోడ్డు నిర్మాణం

దంపూరు, చౌకచర్ల గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గుంతలమయమైన రోడ్లపై స్పందించారు. తాత్కాలిక మరమ్మతులు చేపట్టి, వెంటనే గుంతలు పూడ్చాలని స్థానిక నాయకులను ఆదేశించారు. రోడ్డు నిర్మాణం కోసం ఇప్పటికే ప్రతిపాదనలు పంపామని, నిధులు మంజూరైన వెంటనే నిర్మాణ పనులు చేపడతామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో ఇతర రహదారుల అభివృద్ధితో పాటు సీసీ కెమెరాల ఏర్పాటు, శ్మశానవాటిక అభివృద్ధి, పాఠశాల ప్రహరీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సమస్య పరిష్కారం కాకుంటే నేరుగా నా దగ్గరకు రండి

గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తెలిపారు. ముందుగా స్థానిక నాయకుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లాలని, అక్కడ పరిష్కారం కాకపోతే నేరుగా తనను కలిసి విన్నవించాలని ప్రజలకు సూచించారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని, ఎన్నికలు పూర్తయిన వెంటనే ఆయా గ్రామాల్లో చేపట్టాల్సిన పనులను ప్రారంభించేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.

నాయకుడు ఒక్కరే,గ్రూపు రాజకీయాలకు తావులేదు

నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలకు ఎలాంటి తావులేదని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి స్పష్టం చేశారు. మనందరికీ నాయకుడు ఒక్కరే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని పేర్కొంటూ, వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి తెలుగుదేశం పార్టీ జెండా కింద ఐక్యంగా పనిచేయాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారుస్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఇతర రాష్ట్రాల ధాన్యం జిల్లాలోకి రాకుండా అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు ఏర్పాటు,

●మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,



ఖరీఫ్ 2026--27 సీజన్‌లో ధాన్యం కనీస మద్దతు ధర కొనుగోళ్ల నేపథ్యంలో, ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం జిల్లాలోకి రాకుండా కట్టడి చేసేందుకు జిల్లాలోని కోటపల్లి మండలం రాపనపల్లి గ్రామం సమీపంలోని లక్ష్మీపూర్ వద్ద అంతర్రాష్ట్ర చెక్‌పోస్టును ఏర్పాటు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు ఆదేశాలు జారీ చేశారు. మహారాష్ట్ర సరిహద్దులోని సిరొంచా ప్రాంతం నుంచి ఇతర రాష్ట్రాల ధాన్యం అక్రమంగా జిల్లాలోకి రాకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. చెక్‌పోస్టు వద్ద రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖల అధికారులకు బదిలీల వారీగా విధులు కేటాయించడం జరిగిందని, సంబంధిత అధికారులు సమన్వయంతో విధులు నిర్వహిస్తూ, చెక్‌పోస్టును క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ఆదేశించారు. అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద విధులు నిర్వహించే సిబ్బందిని జైపూర్ ఎ సి పి, జిల్లా వ్యవసాయ అధికారి, కోటపల్లి తహసిల్దార్ సమన్వయంతో పర్యవేక్షించాలని సూచించారు. రాజస్వ మండల అధికారి, జిల్లా పౌర సరఫరాల అధికారి, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్‌లు తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే ధాన్యం వాహనాలను జిల్లాలోకి అనుమతించరాదని, ఆదేశాలను ఉల్లంఘించిన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని పి ఎ సి ఎస్ కేంద్రాలకు ఇతర రాష్ట్రాల ధాన్యాన్ని తీసుకురాకుండా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని, ఇతర రాష్ట్రాల ధాన్యం గుర్తించిన పక్షంలో స్వాధీనం చేసుకొని, సంబంధిత రైతులకు ఎలాంటి చెల్లింపులు చేయరాదని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ నిబంధనలు ఖచ్చితంగా అమలు చేస్తూ, స్థానిక రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.

ఇంటి పన్నులు చెల్లించండి, భీమారం గ్రామ అభివృద్ధికి తోడ్పడండి:

●గ్రామపంచాయతీ కార్యదర్శి పి. మల్లేష్,



భీమారం గ్రామపంచాయతీ పరిధిలోని నివాస గృహాల యజమానులు 2026-2027 సంవత్సరానికి సంబంధించిన ఇంటి పన్నులు సకాలంలో చెల్లించి భీమారం గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని భీమారం గ్రామపంచాయతీ కార్యదర్శి పి. మల్లేష్ అన్నారు, ఈ సందర్భంగా భీమారం గ్రామపంచాయతీ కార్యదర్శి పి. మల్లేష్, మాట్లాడుతూ భీమారం గ్రామంలో సుమారుగా ప్రభుత్వ లెక్కల ప్రకారం 2260 నివాస గృహాలు ఉన్నట్టు, కావున ప్రజలు వెంటనే గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇంటి పన్నులు చెల్లించి రసీదులు పొందాలని కోరారు,

పోలింగ్ ముగింపు సమయానికి 48 గంటల ముందు ఎన్నికల ప్రచారం నిర్వహించరాదు

●ప్రచార గడువు ముగిసిన వెంటనే స్థానికేతరులు పట్టణ ప్రాంతాలను విడిచివెళ్లాలి

●స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహరించాలి

●జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా

పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ నవంబర్ 1వ తేదీన జరగనున్న నేపథ్యంలో, పోలింగ్ ముగింపు సమయానికి ముందు 48 గంటల వ్యవధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించరాదని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

మున్సిపల్ కార్పొరేషన్ల చట్టం, 1955లోని సెక్షన్ 600, ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టం, 1965లోని సెక్షన్ 343-జ ప్రకారం పోలింగ్ ముగింపు సమయానికి ముందు 48 గంటల వ్యవధిలో ఎన్నికల ప్రచారం నిషేధమని పేర్కొన్నారు. నవంబర్ 1వ తేదీ సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగియనున్నందున, అక్టోబర్ 30వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి ఎన్నికల ప్రచారంపై నిషేధం అమల్లోకి వస్తుందని తెలిపారు. సోషల్ మీడియాలో ప్రస్తుతం ప్రచారం చేస్తున్న ప్రకటనలకు సంబంధించిన లింకులను ప్రైవేట్‌గా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

ఈ నేపథ్యంలో ప్రచార గడువు ముగిసిన వెంటనే సంబంధిత పట్టణ స్థానిక సంస్థ పరిధిలో ఓటర్లు కాని రాజకీయ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులు, ఇతర వ్యక్తులు అక్కడి నుంచి వెళ్లిపోయేలా జిల్లా యంత్రాంగం, పోలీసు యంత్రాంగం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసిందన్నారు.

ఈ ఆదేశాల అమలులో భాగంగా కళ్యాణ మండపాలు, కమ్యూనిటీ హాళ్లు, లాడ్జీలు, అతిథి గృహాల్లో బస చేస్తున్న వారి వివరాలను పోలీసులు పరిశీలించాలన్నారు. కీలక ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాల రాకపోకలను పర్యవేక్షించాలన్నారు. అదేవిధంగా వ్యక్తుల గుర్తింపు పత్రాలను పరిశీలించి, వారు సంబంధిత పట్టణ స్థానిక సంస్థ పరిధిలో ఓటర్లా కాదా అని నిర్ధారించాలన్నారు.

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలను అధికారులు, పోలీసులు కచ్చితంగా అమలు చేసి, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజలు సహకరించాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ద్వారకాతిరుమలలో కూటమి అభ్యర్థుల ప్రచార జోరు





గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆశీస్సులతో ద్వారకాతిరుమల మండల కూటమి అభ్యర్థులు గురువారం ఎన్నికల ప్రచారాన్ని జోరుగా ప్రారంభించారు.

మండల కూటమి జడ్పీటీసీ అభ్యర్థిని కరుటూరి సత్య శ్రావణి ద్వారకా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి పాదాల చెంత ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. ఆమె వెంట కూటమి ఎంపీపీ అభ్యర్థిని ఏపూరి పావని, ద్వారకా తిరుమల గ్రామ ఎంపీటీసీ-1 అభ్యర్థి పాకనాటి శేషుబాబు, ఎంపీటీసీ-2 అభ్యర్థి అందుగుల రాములు , మండల నాయకులు, కార్యకర్తలుతో కలిసి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకుని ఓట్లు అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, మండల టీడీపీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ, సీనియర్ నాయకులు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, పాకలపాటి గాంధీ, దేవరపల్లి వీరాస్వామి చౌదరి, ఏపూరి దాలయ్య, సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు, మొగతడక శ్రీనివాసరావు, గోపాలపురం నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, తెలుగు యువత అధ్యక్షులు పాతూరి సహృదయ, గ్రామ జనసేన అధ్యక్షులు కోట అంజిబాబు, గ్రామ బీజేపీ అధ్యక్షుడు మెట్టపల్లి మాణిక్యాలరావు, నాదెళ్ల వేణు, పాకలపాటి శ్రీను, నాదెళ్ల వెంకటేశ్వరరావు, మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు మహంకాళి గంగాధర్ రావు, జనసేన మొయ్య శివకుమార్, బొండాడ సత్తిబాబు, భరత్ (బాబీ), బొండాడ స్వామి తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అభివృద్ధే మా అభిమతం, ఎజెండా..!

●ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి

●మున్సిపాలిటి పరిధిలో విస్తృత ప్రచారం..!





అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండి, ఫ్యాక్షన్ కోరల్లో చిక్కుకొని తల్లడిల్లుతున్న మాచర్ల నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధే తమ అభిమతం, ఎజెండా అని నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. గురువారం మున్సిపాలిటీలో సుడిగాలి పర్యటనతో విస్తృత స్థాయిలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ముందుగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, 30 వార్డు నందు కూటమి పార్టీల కౌన్సిలర్ అభ్యర్థులు, చైర్పర్సన్ అభ్యర్థి యెనుముల సుష్మా కేశవరెడ్డి తో కలిసి ఎంపీ, ఎమ్మెల్యే టిడిపి ప్రచార రథంపై రోడ్ షో నిర్వహించారు. అనంతరం 31,32,33,34 వార్డుల నందు ఇంటింటికి తిరిగి, కూటమి ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులు అందించిన సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. నవంబర్ 1 తేదీన జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి, కూటమి పార్టీల అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి, చైర్పర్సన్ అభ్యర్థి సుష్మా కేశవరెడ్డిలు అభ్యర్థించారు. ఈ సందర్భంగా మీడియాతో వారు మాట్లాడుతూ.., రెండేళ్లన్నరేళ్ళ పాలనలో రూ.260 కోట్లతో మాచర్ల మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు చేపట్టామని, ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. చేస్తున్న అభివృద్ధిని చూసి ఓటర్ల విజ్ఞతతో కూటమి అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. అలానే పట్టణంలో అమృత్ స్కీమ్, సీసీ రోడ్లు డ్రైన్ల నిర్మాణాలు, పట్టణ బైపాస్ పనులు వంటివి శరవేగంగా పూర్తి చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో నియోజకవర్గంలో ఫ్యాక్షను తరిమి కొడుతున్నామని, అరాచకాన్ని సహించేది లేదని తేల్చి చెప్పారు. ప్రజలు మాచర్లలో జరుగుతున్న మార్పును గమనిస్తున్నారని, స్థానిక ఎన్నికల్లో కూటమికి ప్రజలు పట్టం కడుతున్నారని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ధారునాయక్, మంజుల రెడ్డి, యాగంటి మల్లికార్జునరావు, రాజబోయిన మధు,మధార్ సాహెబ్, గుండాల శ్రీను, కేశవరెడ్డి, రామాంజిరెడ్డి, అక్కిరెడ్డి, కొమెర దుర్గారావు,మోసిన్, అన్వర్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

మాచర్లలో జాగృతి పోటీల విజేతలకు బహుమతుల ప్రధానం





ఆధ్యాత్మిక విలువలు పెంపొందించుకుని మంచి పౌరులుగా తయారు కావాలనే సంకల్పంతో ప్రతి ఏటా ఈ జాగృతి పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం "వివేకానంద ఫర్ యూత్" అనే పుస్తకం ఆధారంగా ప్రతి స్కూలు, ప్రతి కాలేజీలో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తున్నామని తెలిపారు.విద్యార్థినీ విద్యార్థులు నైతిక విలువలు, క్రమశిక్షణ, దేశభక్తితో విద్యను అభ్యసించి, మంచి ఉపాధి పొంది అనంతరం పేద ప్రజల కోసం, సమాజం కోసం, దేశం కోసం సేవ చేయాలని పిలుపునిచ్చారు."సర్వ సమస్య పరిష్కారిణి స్ట్రీ విద్య. విద్య ద్వారా పరిష్కరించలేని సమస్య ఒక్కటీ లేదు" అన్న స్వామి వివేకానంద సూక్తులను ఆచరించి చూపాలన్నారు. ముఖ్యంగా విద్యార్థినులు సీత, సావిత్రి, దమయంతి వంటి మహిళల జీవిత చరిత్రలు చదివి, వారి ఆశయాలను ఆచరించి స్వామి వివేకానంద కలలు కన్న నవభారత నిర్మాణానికి నాంది పలకాలని కోరారు.ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు రిటైర్డ్ హెడ్మాస్టర్ ముత్యాల పాపిరెడ్డి, సంగీత ఉపాధ్యాయులు షేక్ చిన్న లాలు సాహెబ్, ఎర్రబోతుల నాగ శంకర్ రెడ్డి, ఉపాధ్యాయులు పోలూరి మల్లికార్జున రావు, రత్నం మేడం, పీఈటీ మేడం తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద 164వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని రాజమండ్రి రామకృష్ణ మఠం సౌజన్యంతో, శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన జాగృతి పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.మాచర్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు.అనంతరం గోవిందరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యార్థి దశ నుండే నైతిక,

8వ వార్డు లో జరిగిన మున్సిపల్ ఎన్నికల ప్రచారం

పాల్గొన్న ఎమ్మెల్యే జూలకంటి



మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి 8వ వార్డు లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అభివృద్ధి, సంక్షేమంను చూసి ఓటు సైకిల్ గుర్తు పై వేసి అఖండ మెజారిటీతో అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కౌన్సిలర్ అభ్యర్థిగా కొమ్ము సంతోష్ కుమార్ పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శుక్రవారం అక్టోబర్ 30, 2026

తుఫాన్ కారణంగా దెబ్బతిన్న ప్రతి ఎకరా పంటకూ నష్టపరిహారం అందిస్తాం: కైకలూరు ఎమ్మెల్యే డా. కామినేని శ్రీనివాస్

ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం అక్టోబర్ 29 :?కైకలూరు మండలం వేమవరప్పాడు గ్రామంలో ముంపునకు గురైన వరి పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే, ఎన్డీఏ నాయకులు మరియు అధికారులు.

? ఎకరాకు రూ. 20,000/- పరిహారం ప్రకటించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

ఏ ఒక్క రైతుకూ నష్టం జరగకుండా తక్షణమే ఉమ్మడి సర్వే (జాయింట్ ఇన్‌స్పెక్షన్) చేపట్టి రికార్డు చేయాలని అధికారులకు ఆదేశం.

కైకలూరు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ గురువారం కైకలూరు మండలం వేమవరప్పాడు గ్రామంలో 'అర్నాబ్' తుఫాన్ ధాటికి తీవ్రంగా దెబ్బతిన్న వరి పంటలను ఎన్డీఏ కూటమి నాయకులు మరియు అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ, అర్నాబ్ తుఫాన్ సృష్టించిన బీభత్సాన్ని, నేలకొరిగిన వరి చేలను చూస్తుంటే ఎంతో బాధ కలిగిస్తోందన్నారు.

ఆరుగాలం కష్టపడి, చెమటోడ్చి చేతికొచ్చే దశలో ఉన్న పంట ఒక్క రోజులోనే నీటిపాలు కావడం ప్రతీ ఒక్కరినీ కలచివేస్తోంది. నిన్నటివరకు పచ్చని పంటలతో కళకళలాడిన పొలాలు ఈ రోజు నీటమునిగిపోవడం దురదృష్టకరం" అని వాపోయారు.

రైతాంగానికి భరోసా -- ప్రభుత్వ సహాయక చర్యలు:



రైతులు అధైర్యపడవద్దు: బాధిత రైతులు ఎవ్వరూ ధైర్యం కోల్పోవద్దని, కూటమి ప్రభుత్వం ప్రతి రైతుకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

ఉమ్మడి సర్వే ఆదేశాలు: రెవెన్యూ మరియు వ్యవసాయ శాఖల అధికారులు ఉమ్మడిగా (జాయింట్ ఇన్‌స్పెక్షన్) ప్రతి గ్రామంలో, ప్రతీ పొలంలో పర్యటించి, పంట నష్టాన్ని సమగ్రంగా రికార్డు చేయాలని ఆదేశించారు. ఏ ఒక్క రైతుకు కూడా అన్యాయం జరగకూడదని స్పష్టం చేశారు.

ఎకరాకు రూ. 20,000/- పరిహారం: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే అర్నాబ్ తుఫాన్ బాధితులను ఆదుకునేందుకు, నష్టపోయిన రైతాంగానికి ప్రత్యేక పరిహారంగా ఎకరాకు రూ. 20,000/- (ఇరవై వేల రూపాయిలు) ప్రకటించారని తెలిపారు.

యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులు: తుఫాన్ ధాటికి



కూలిపోయిన విద్యుత్ స్తంభాలు, దెబ్బతిన్న రోడ్లను వీలైనంత త్వరగా పునరుద్ధరించేందుకు విద్యుత్ మరియు ఆర్‌అండ్‌బీ అధికారులను ఇప్పటికే రంగంలోకి దించామని తెలిపారు.

డ్రైనేజీ క్లియరెన్స్: పొలాల్లో నిలిచిన వరద నీరు త్వరగా బయటకు పోయేలా డ్రైనేజీ ఛానల్స్ క్లియరెన్స్ పనులను యుద్ధప్రాతిపదికన చేపడుతున్నామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఎన్డీఏ నాయకులు, వ్యవసాయ, రెవెన్యూ, విద్యుత్ శాఖల అధికారులు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఐ పి ఎం ఎస్ లో తప్పనిసరి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి - జిల్లా వ్యవసాయ అధికారి



మాచర్ల పట్టణం మరియు దుర్గి మండలాల పరిధిలోని పురుగు మందుల డీలర్లందరూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంటిగ్రేటెడ్ పెస్టిసైడ్ మేనేజ్మెంట్ సిస్టమ్ పోర్టల్ లో తమ లైసెన్స్ వివరాలను తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎం. జగ్గారావు సూచించారు.ఈ మేరకు బుధవారం మాచర్ల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పురుగు మందుల డీలర్లకు ఐ పి ఎం స్ రిజిస్ట్రేషన్ ప్రక్రియపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాచర్ల సహాయ వ్యవసాయ సంచాలకులు వి. జగదీశ్వర రెడ్డి మాట్లాడుతూ, భారత ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి పురుగు మందుల డీలర్ ఐ పి ఎం ఎస్ విధానంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాతనే వ్యాపారం కొనసాగించాలని స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్ చేయని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ అవగాహన కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం. మార్కండేయులు, ఓ. అభిశిక్త వర్మ, ఎం.పి.ఈ.ఓ జి. ప్రతాప్ కుమార్, మాచర్ల పట్టణ పురుగు మందుల డీలర్లు పాల్గొన్నారు.

మాచర్ల మండలంలో పంట పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి -రైతులకు సూచనలు



మాచర్ల మండలం రాయవరం గ్రామంలో మరియు కంభంపాడు గ్రామంలో గురువారం నాడు జిల్లా వ్యవసాయ అధికారి యం. జగ్గారావు పంట పొలాలను సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా రాయవరం గ్రామంలో ప్రత్తి మరియు కంది పంటలను, కంభంపాడు గ్రామంలో వరి పంటను పరిశీలించారు.



ప్రత్తి రైతులకు సూచన:

ప్రత్తి పంటలో గులాబీ రంగు పురుగు ఉధృతిని ముందుగా గుర్తించి నివారించడానికి ఎకరానికి 20 చొప్పున ఆకర్షణ ఉచ్చులు ఏర్పాటు చేసుకోవాలని రైతులకు సూచించారు. దీని ద్వారా పురుగు ఉనికిని గుర్తించి సకాలంలో నివారణ చర్యలు చేపట్టవచ్చని తెలిపారు.

కంది రైతులకు సూచన:

కంది పంటలో నేల సారాన్ని పెంచడానికి మరియు దిగుబడి వృద్ధికి జీవన ఎరువులను తప్పనిసరిగా వాడాలని తెలియజేశారు. జీవన ఎరువుల వినియోగం వల్ల నీటి కొరత పరిస్థితుల్లో కూడా మొక్కలకు అవసరమైన పోషకాలు అందుతాయని, మొక్కలు బలంగా పెరుగుతాయని వివరించారు.

ఈ కార్యక్రమంలో మాచర్ల సహాయ వ్యవసాయ సంచాలకులు వి. జగదీశ్వర రెడ్డి , వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం. మార్కండేయులు, ఓ. అభిశిక్త వర్మ తదితరులు పాల్గొన్నారు.

పురుగుమందుల డీలర్లు ఐపీఎంఎస్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి

పురుగుమందుల వ్యాపారులు భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంటిగ్రేటెడ్ పెస్టిసైడ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఐపీఎంఎస్)లో తమ లైసెన్స్ వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎం. జగ్గారావు సూచించారు. గురువారం మాచర్ల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మాచర్ల పట్టణం, దుర్గి మండలాలకు చెందిన పురుగుమందుల డీలర్లకు రిజిస్ట్రేషన్ ప్రక్రియపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకుడు వి. జగదీశ్వరరెడ్డి మాట్లాడుతూ.. పురుగుమందుల డీలర్లు ఐపీఎంఎస్ విధానంలో తమ లైసెన్స్ వివరాలను నమోదు చేసుకున్న తర్వాతే వ్యాపారం నిర్వహించాలని సూచించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియపై డీలర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం. మార్కండేయులు, ఓ. అభిశిక్త వర్మ, ఎంపీఈఓ జి. ప్రతాప్‌కుమార్, మాచర్ల పట్టణం, దుర్గి మండలాలకు చెందిన పురుగుమందుల డీలర్లు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నైతిక విలువలు, దేశభక్తి పెంపొందించాలి

•స్వామి వివేకానంద ఆశయాలను ఆచరించాలి: మెట్టు గోవిందరెడ్డి

విద్యార్థి దశ నుంచే నైతిక, ఆధ్యాత్మిక విలువలను పెంపొందించుకొని, క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తూ మంచి పౌరులుగా ఎదగాలని శ్రీరామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద 164వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని, రామకృష్ణ మఠం రాజమండ్రి వారి సౌజన్యంతో శ్రీరామకృష్ణ సేవా సమితి మాచర్ల ఆధ్వర్యంలో పట్టణంలోని పలు పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థినీ, విద్యార్థులకు జాగృతి పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా గురువారం మాచర్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, మెట్టు గోవిందరెడ్డి బహుమతులు పంపిణీ చేశారు. ఈ ఏడాది 'వివేకానంద ఫర్ యూత్' పుస్తకం ఆధారంగా విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్నట్లు గోవిందరెడ్డి వివరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నైతిక విలువలు, ఆధ్యాత్మిక చింతన, క్రమశిక్షణ, దేశభక్తిని అలవర్చుకొని విద్యలో రాణించాలని సూచించారు. విద్య ద్వారా మంచి ఉపాధి పొందిన అనంతరం పేద ప్రజలకు, సమాజానికి, దేశానికి సేవ చేయాలన్నారు. సేవాభావం, త్యాగనిరతి ప్రతి ఒక్కరిలో ఉండాలని ఆకాంక్షించారు.స్త్రీ విద్యతో సమాజాభివృద్ధి సాధ్యం

సమాజంలోని అనేక సమస్యలకు విద్య పరిష్కార మార్గమని, ముఖ్యంగా స్త్రీ విద్య సమాజాభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. స్వామి వివేకానంద బోధనలు, సూక్తులను విద్యార్థులు ఆచరణలో పెట్టాలని సూచించారు. విద్యార్థినులు సీత, సావిత్రి, దమయంతి వంటి ఆదర్శనీయ మహిళల జీవిత చరిత్రలను చదివి, వారి ఉన్నత ఆశయాలను అలవర్చుకోవాలని కోరారు. తద్వారా స్వామి వివేకానంద కలలుగన్న నవభారత నిర్మాణానికి యువత నాంది పలకాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీరామకృష్ణ సేవా సమితి సభ్యులు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ముత్యాల పాపిరెడ్డి, సంగీత ఉపాధ్యాయులు షేక్ చిన్న లాలు సాహెబ్, ఎర్రబోతుల నాగ శంకర్ రెడ్డి, ఉపాధ్యాయులు పోలూరి మల్లికార్జునరావు, రత్నం, పీఈటీ తదితరులు పాల్గొన్నారు.

భళే ఏసురాజు, బొల్లా ఈశ్వరి, విజయమే లక్ష్యంగా కూటమి నేతలు ప్రచారం





ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం అక్టోబర్ 29: కైకలూరు మండలం కైకలూరు లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా హామీల కమిటి చైర్మన్ - శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ , నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కొత్త నాగేశ్వరరావు (నాగబాబు) సారథ్యంలో తెలుగుదేశం పార్టీ - జనసేన పార్టీ - భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కైకలూరు మండల తెలుగుదేశం పార్టీ జడ్పీటీసీ అభ్యర్థిగా " భళే ఏసురాజు "కైకలూరు -3 వ సెగ్మెంట్ యమ్.పి.టి.సి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గా " బొల్లా ఈశ్వరి " ఇంటింటికి వెళ్లి ప్రజలను ఓట్లు అభ్యర్థించి వారి విజయాన్ని కాంక్షిస్తూ ప్రచార కార్యక్రమం లో పాల్గొన్న నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కో కన్వీనర్ పి.రాధకృష్ణ, టిడిపి క్లస్టర్ -5 కన్వీనర్ పోలవరపు లక్ష్మీరాణి,జిల్లా టిడిపి నాయకులు కోట కోటిలింగం బాబు (కె.కె.బాబు),తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,బిజేపి నాయకులు కీర్తి వెంకట రామ ప్రసాద్,భళే ఏసురాజు సతీమణి శ్రీమతి భువనేశ్వరి, కైకలూరు వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటి డైరెక్టర్ గుజ్జుల రామలక్ష్మీ, శీలం కృష్ణవేణి,ముంగర సీత, పెద్దింటి కళ్యాణి,దైతగుంజ రామస్వామి,బొల్లా శ్యామలరాజు, యమ్.డి.జహీర్,భళే చిరంజీవి,కొండరాజు తదితరులు పాల్గొన్నారు.

మాచర్ల మున్సిపల్ ఎన్నికల ప్రచారం నేపథ్యంలో..

•శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, మహిళా నాయకురాలు శోభారాణి జూలకంటి మరియు యువ నాయకులు గౌతమ్ రెడ్డి ప్రచార సంబంధించిన షెడ్యూల్ వివరాలు







నేడు అనగా 30.10.2026 శుక్రవారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రచారం ఉదయం 8 గంటలకు మాచర్ల పట్టణంలోని 22,23వ వార్డులలో కూటమి పార్టీల కౌన్సిలర్ అభ్యర్థుల తరపున ఇంటింటి ప్రచారంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటలకు 15,25,27వ వార్డులలో కూటమి పార్టీల కౌన్సిలర్ అభ్యర్థుల తరపున ఇంటింటి ప్రచారంలో పాల్గొంటారు. గౌతమ్ రెడ్డి ఉదయం 8 గంటలకు 6,7వ వార్డులలో కూటమి పార్టీల కౌన్సిలర్ అభ్యర్థుల తరపున ఇంటింటి ప్రచారంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటలకు 16,17వ వార్డులలో కూటమి పార్టీల కౌన్సిలర్ అభ్యర్థుల తరపున ఇంటింటి ప్రచారంలో పాల్గొంటారు. శోభారాణి ప్రచారం ఉదయం 8 గంటలకు 20,21వ వార్డులలో కూటమి పార్టీల కౌన్సిలర్ అభ్యర్థుల తరపున ఇంటింటి ప్రచారంలో, మధ్యాహ్నం 2 గంటలకు 18,19వ వార్డులలో కూటమి పార్టీల కౌన్సిలర్ అభ్యర్థుల తరపున ఇంటింటి ప్రచారంలో పాల్గొంటారని మాచర్ల శాసన సభ్యుల వారి కార్యాలయం తెలియజేసింది.

పట్లవీడు ఎంపీటీసీ అభ్యర్థి గా ఏకగ్రీవంగా ఎన్నికైన నక్కా లక్ష్మీ

మాచర్ల నియోజకవర్గం లోని వెల్దుర్తి మండలం పట్లవీడు గ్రామానికి చెందిన నక్కా లక్ష్మీ / శ్రీనివాసరావు ఎంపీటీసీ అభ్యర్థి గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు వెల్దుర్తి లోని మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు ఆమెకు ఆమోదం పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





ప్రలోభాలకు లొంగవద్దు - సీఐ శ్రీకృష్ణ

ద్వారకాతిరుమల మండలం ఎం. నాగులపల్లి గ్రామంలో పోలీసులు ఎన్నికల అవగాహన సదస్సు గురువారం రాత్రి నిర్వహించారు.ఈ సదస్సులో భీమడోలు సీఐ శ్రీకృష్ణ, ద్వారకాతిరుమల ఎస్సై టి. సుధీర్ పాల్గొని గ్రామస్తులకు ఎన్నికల నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ , ఎస్సై మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.ఎన్నికల సమయంలో ఎవరైనా డబ్బులు, మద్యం పంపిణీ చేస్తూ ఓటర్లను ప్రలోభపెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామంలో ఎలాంటి

మాచర్ల మండలంలో పంట పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి -రైతులకు సూచనలు



మాచర్ల మండలం రాయవరం గ్రామంలో మరియు కంభంపాడు గ్రామంలో గురువారం నాడు జిల్లా వ్యవసాయ అధికారి యం. జగ్గారావు పంట పొలాలను సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా రాయవరం గ్రామంలో ప్రత్తి మరియు కంది పంటలను, కంభంపాడు గ్రామంలో వరి పంటను పరిశీలించారు.

ప్రత్తి రైతులకు సూచన:

ప్రత్తి పంటలో గులాబీ రంగు పురుగు ఉధృతిని ముందుగా గుర్తించి నివారించడానికి ఎకరానికి 20 చొప్పున ఆకర్షణ ఉచ్చులు ఏర్పాటు చేసుకోవాలని రైతులకు సూచించారు. దీని ద్వారా పురుగు ఉనికిని గుర్తించి సకాలంలో నివారణ చర్యలు చేపట్టవచ్చని తెలిపారు.

కంది రైతులకు సూచన:

కంది పంటలో నేల సారాన్ని పెంచడానికి మరియు దిగుబడి వృద్ధికి జీవన ఎరువులను తప్పనిసరిగా వాడాలని తెలియజేశారు. జీవన ఎరువుల వినియోగం వల్ల నీటి కొరత పరిస్థితుల్లో కూడా మొక్కలకు అవసరమైన పోషకాలు అందుతాయని, మొక్కలు బలంగా పెరుగుతాయని వివరించారు.

ఈ కార్యక్రమంలో మాచర్ల సహాయ వ్యవసాయ సంచాలకులు వి. జగదీశ్వర రెడ్డి , వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం. మార్కండేయులు, ఓ. అభిశిక్త వర్మ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి పట్టణంలో 6, వార్డులో ఎంఎస్ఎఫ్ కమిటీలు

విద్యార్థులు చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించాలి
మంద కృష్ణ మాదిగ సాధించిన వర్గీకరణ ఫలితాలు అందుకోవాలి
ఎమ్మార్పీఎస్ భువనగిరి పట్టణ అధ్యక్షులు అందె సాయి మాదిగ

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని హన్మాన్ వాడ (6వ వార్డు)లో మాదిగ విద్యార్థి సమాఖ్య (మాఖీ) నూతన కమిటీని ఎమ్మార్పియస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన భువనగిరి పట్టణ ఎమ్మార్పియస్ అధ్యక్షులు అందె సాయి మాదిగ మాట్లాడుతూ ముప్పై ఏండ్లపై చిలుకుగా ఎమ్మార్పియస్ అధినేత మంద కృష్ణ మాదిగ మాదిగల కోసం పోరాడి సాధించిన ఎస్సీ వర్గీకరణ ఫలితాలు మాదిగ విద్యార్థులు అందుకొని ఉన్నత చదువులు అభ్యసించి ఉద్యోగాలు సాధించి ఉన్నతమైన స్థానాన్ని పొందాలని విద్యార్థులకు సందేశం ఇచ్చారు.

మాదిగ విద్యార్థి సమాఖ్య నూతన కమిటీ అధ్యక్షులు : పల్లెర్ల ప్రవీణ్ మాదిగ,అధికార ప్రతినిధి :దేశపాక మనోజ్ మాదిగ, ప్రధాన కార్యదర్శి :దండు రిత్విక్ మాదిగ, ఉపాధ్యక్షులు : వడ్డే దిలీప్ కుమార్ మాదిగ, కార్యదర్శి : దండు తరుణ్ మాదిగ, సహాయ కార్యదర్శి :పల్లెర్ల విగ్నేష్ మాదిగ, ప్రచార కార్యదర్శి :దండు ధనలక్ష్మి మాదిగ, సంయుక్త కార్యదర్శి :దండు నిఖిల్ మాదిగ ఎన్నికయ్యారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

‘డ్యాడ్స్ లిటిల్ ఫ్రెండ్’ సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను - టీజర్ లాంచ్ ఈవెంట్‌లో స్టార్ రైటర్ వి. విజయేంద్ర ప్రసాద్



జన తెలంగాణ సినిమా

వెన్నెల సిల్వర్ స్క్రీన్ బ్యానర్ మీద దీపక్ నిర్మాణంలో శరత్ తెరకెక్కించిన చిత్రం ‘డ్యాడ్స్ లిటిల్ ఫ్రెండ్’. ఈ సినిమాలో రజత్ రాఘవ్, కాజల్, హాసిని సుధీర్ హీరో హీరోయిన్లు గా బేబీ పరిణిత రుద్రరాజు ముఖ్య పాత్రలో రూపొందించిన ఈ మూవీకి సంబంధించిన టీజర్‌ను గురువారం నాడు రిలీజ్ చేశారు. ఈ టీజర్ లాంచ్‌కి స్టార్ రైటర్ విజయేంద్ర ప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో..

స్టార్ డైరెక్టర్ వి. విజయేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ .. “పరిణితతో సినిమాని తీసేందుకే దర్శకుడు, నిర్మాత పుట్టారనిపిస్తోంది. పరిణితకు ఈ తెలుగు సినిమా చరిత్రలో ఓ పేజీ ఉండబోతోంది. శరత్ గారు సినిమాని అద్భుతంగా తీసి ఉంటారని ఆశిస్తున్నాను. రజత్‌కి ఈ చిత్రంతో పేరు, డబ్బు అన్నీ వస్తాయని కాంక్షిస్తున్నాను. ఈ సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను’ అని అన్నారు.

హీరో రజత్ రాఘవ్ మాట్లాడుతూ .. “విజయేంద్ర వర్మ గారితో స్టేజ్ పంచుకుని 9 ఏళ్లు అవుతోంది. ఆయన నన్ను నమ్మి ‘శ్రీవల్లి’ చిత్రానికి అవకాశం ఇచ్చారు. నాకు ఈ ఐడెంటిటీని ఆయనే ఇచ్చారు. హాసినీ సెట్‌లో ఎంతో సరదాగా ఉంటారు. రోలర్ కోస్టర్ రైడ్‌లా సినిమా ఉంటుంది. కుటుంబ విలువల్ని చాటి చెప్పే చిత్రమిది. ప్రతీ ఫ్యామిలీకి ఈ చిత్రం కనెక్ట్ అవుతుంది’ అని అన్నారు.

దర్శకుడు శరత్ మాట్లాడుతూ .. “రజత్ నాకు మొదటి అవకాశం ఇచ్చాడు. మా మధ్య ఎనిమిదేళ్ల స్నేహ బంధం ఉంది. నేను చెప్పిన సబ్జెక్ట్ అతనికి నచ్చింది. ఈ ప్రయాణంలో నాకు ఎప్పుడూ అండగానే ఉంటూ వచ్చాడు. నిర్మాత శరత్ గారు ఎప్పుడూ, ఎక్కడా వెనుకంజ వేయలేదు. ప్రతీ ఆర్టిస్ట్ నాకు ఎంతో సపోర్ట్ చేశారు. సెట్ అంతా పిక్‌నిక్‌లా ఉండేది. ప్రతీ ఒక్కరూ అద్భుతంగా నటించారు’ అని అన్నారు.

నిర్మాత డి దీపక్ మాట్లాడుతూ .. ‘ఇది నాకు తొలి చిత్రం. సెట్‌లో ఎప్పుడూ పండుగ వాతావరణం కనిపించేది. మాకు సపోర్ట్ చేసేందుకు వచ్చిన విజయేంద్ర ప్రసాద్ గారికి థాంక్స్. మా సినిమా నవంబర్ 27న రాబోతోంది. అందరూ చూడండి’ అని అన్నారు.

హాసిని సుధీర్ మాట్లాడుతూ .. “డ్యాడ్స్ లిటిల్ ఫ్రెండ్’ చిత్రంలో అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. నిర్మాత వల్లే అందరికీ ఉపాధి కలుగుతుంది. డైరెక్టర్ గారు ఎంతో వేగంగా సినిమాని పూర్తి చేశారు. శరత్ గారికి ఎంతో డెడికేషన్ ఉంది. పరిణిత, బన్నీ ఇద్దరూ చక్కగా నటించారు. నవంబర్ 27న మా చిత్రం రాబోతోంది. అందరూ తప్పకుండా చూడండి’ అని అన్నారు.

నటుడు రాకేష్ మాట్లాడుతూ .. “డ్యాడ్స్ లిటిల్ ఫ్రెండ్’కి అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్స్. ఈ మూవీ కోసం అందరం చాలా కష్టపడ్డాం. ఈ సినిమా నవంబర్ 27న రాబోతోంది. అందరూ తప్పకుండా చూడండి’ అని అన్నారు.

బేబీ పరిణిత మాట్లాడుతూ .. “డ్యాడ్స్ లిటిల్ ఫ్రెండ్’ జర్నీలో అందరూ నాకు సపోర్ట్ చేశారు. సెట్‌లో మేమంతా సరదాగా ఉండేవాళ్లం. ఈ మూవీని మీడియా ముందుకు తీసుకు వెళ్లాలి’ అని అన్నారు.

మాస్టర్ బన్నీ మాట్లాడుతూ .. ‘పిల్లలకు పేరెంట్స్ మాత్రమే ఫస్ట్ ఫ్రెండ్స్. ‘డ్యాడ్స్ లిటిల్ ఫ్రెండ్’ అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. అందరూ తప్పకుండా చూడండి’ అని అన్నారు.

తారాగణం : రజ త్ రాఘవ్, కాజల్ చౌదరి, హాసిని సుధీర్, బేబీ పరిణిత రుద్రరాజు తదితరులు

సాంకేతిక బృందం

బ్యానర్: వెన్నెల సిల్వర్ స్క్రీన్
నిర్మాత: డి దీపక్
రచయిత ఉ దర్శకుడు: శరత్
సంగీతం: =ఎ విక్రమ్
సినిమాటోగ్రఫీ: కుశ్వంత్ కుమార్
కాస్ట్యూమ్ డిజైనర్: మానస వర్మ
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కృష్ణ వర్ధన్
ూ=ూ: మాడూరి మధు

‘ఆదర్శ కుటుంబం -- హౌస్ నెం. 47’ సినిమా నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి సినిమాల స్థాయిలో అలరిస్తుంది: విక్టరీ వెంకటేష్



జన తెలంగాణ సినిమా

‘ఆదర్శ కుటుంబం’ సినిమా మీ అందరికీ నచ్చుతుంది: మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్

విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో రూపొందిన ప్రతిష్టాత్మక చిత్రం ‘ఆదర్శ కుటుంబం -- హౌస్ నెం. 47’. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ (చినబాబు) నిర్మించిన ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి కథానాయిక. తమన్ సంగీతం అందించిన ఈ సినిమాలో నారా రోహిత్, నివేదా పేతురాజ్ కీలక పాత్రలు పోషించారు.

20 ఏళ్ల తర్వాత వెంకటేష్, త్రివిక్రమ్ కలయికలో వస్తున్న సినిమా కావడంతో ‘ఆదర్శ కుటుంబం’పై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అక్టోబర్ 30న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో గురువారం గ్రాండ్ రిలీజ్ ప్రెస్ మీట్ ను నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో విక్టరీ వెంకటేష్ మాట్లాడుతూ.. “మీడియా మిత్రులను ఇలా కలుసుకోవడం చాలా సంతోషంగా ఉంది. ఎప్పుడూ పాజిటివ్ ఎనర్జీ ఇస్తుంటారు. ఇప్పుడు మా ‘ఆదర్శ కుటుంబం’ సినిమాను కూడా అదే ఉత్సాహంతో సపోర్ట్ చేయడానికి రావడం ఆనందాన్ని ఇస్తోంది. ‘ఆదర్శ కుటుంబం’ సినిమాను మేము చాలా కొత్తగా ప్రయత్నించాము. త్రివిక్రమ్ ఈ సినిమాను అద్భుతంగా మలిచారు. థియేటర్లలో ప్రేక్షకులంతా గొప్ప అనుభూతిని పొందుతారు. ఈ సినిమా మిమ్మల్ని ఏ మాత్రం నిరాశపరచకుండా నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి సినిమాల స్థాయిలో అలరిస్తుందని నమ్ముతున్నాము. మేము కొత్తగా ప్రయత్నించిన ఈ ఆసక్తికర కుటుంబ కథా చిత్రాన్ని ఆదరిస్తారని ఆశిస్తున్నాను.” అన్నారు.

మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. “అందరికీ నమస్కారం. రేపు థియేటర్లలో కలుద్దాం. ‘ఆదర్శ కుటుంబం’ సినిమా మీ అందరికీ నచ్చుతుందని, మీరందరూ థియేటర్లలో చూసి ఎంజాయ్ చేస్తారని, ఆస్వాదిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి సినిమాల తర్వాత ఓ అద్భుతమైన కథతో రావాలనే ఉద్దేశంతోనే ఇంత సమయం తీసుకోవడం జరిగింది. ఇప్పుడు ‘ఆదర్శ కుటుంబం’తో మీ ముందుకు వస్తున్నాం.” అన్నారు.

ప్రముఖ నటుడు నారా రోహిత్ మాట్లాడుతూ.. “ఈ సినిమాలో నాకు మంచి పాత్ర ఇచ్చినందుకు ముందుగా త్రివిక్రమ్ గారికి ధన్యవాదాలు. వెంకటేష్ గారు, త్రివిక్రమ్ గారి కాంబినేషన్ లో వచ్చిన నువ్వు నాకు నచ్చావ్, మల్లేశ్వరి అద్భుతమైన సినిమాలు. ఎన్నోసార్లు చూశాను. అలాంటి కలయికలో సినిమా చేయడం సంతోషంగా ఉంది. ఈ సినిమా ప్రయాణాన్ని ఎంతో ఎంజాయ్ చేశాను. షూటింగ్ సమయంలో ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. ట్రైలర్ మీ అందరికీ నచ్చింది. సినిమా కూడా మీ అందరికీ నచ్చుతుందని నమ్ముతున్నాను.” అన్నారు.

కథానాయిక శ్రీనిధి శెట్టి మాట్లాడుతూ.. “అందరికీ నమస్కారం. మమ్మల్ని సపోర్ట్ చేయడానికి వచ్చిన మీడియా వారికి ధన్యవాదాలు. రేపు థియేటర్లకు వెళ్లి మా ఆదర్శ కుటుంబం సినిమా చూడండి. మీరంతా సినిమా చూసి ఎంజాయ్ చేస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. మా సినిమాలో భాగమైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు.” అన్నారు.

సంగీత దర్శకుడు తమన్ మాట్లాడుతూ.. “ఆదర్శ కుటుంబంలో నన్ను భాగం చేసిన త్రివిక్రమ్ గారికి కృతజ్ఞతలు. ప్రతి విభాగం ఈ సినిమా కోసం మనసు పెట్టి పని చేసింది. త్రివిక్రమ్ గారి కలం బలం గురించి అందరికీ తెలుసు. ఇంక్ తో అందరినీ థింక్ చేసేలా చేస్తారు. ఒక సీన్ ని తన మాటలతో గొప్పగా మలుస్తారు. ఎనిమిది పాటలతో జ్యూక్ బాక్స్ విడుదల చేశాం. అద్భుతమైన స్పందన లభిస్తోంది. సినిమా ఫైనల్ కాపీ చూసి మేమందరం ఎంతో ఆనందంగా ఉన్నాం. వెంకటేష్ గారి లాంటి పాజిటివ్ వ్యక్తితో కలిసి పని చేయడం సంతోషంగా ఉంది. శ్రీనిధి శెట్టి ఎంతో ఎనర్జిటిక్ గా ఉంటారు. నారా రోహిత్ గారు అద్భుతంగా నటించారు. రేపు విడుదలవుతున్న మా ఆదర్శ కుటుంబం సినిమాని మీ కుటుంబంతో కలిసి చూసి ఆనందిస్తారని ఆశిస్తున్నాం.” అన్నారు.

నటీనటులు: వెంకటేష్, శ్రీనిధి శెట్టి, నారా రోహిత్, నివేదా పేతురాజ్, యువినా, రాజ్ ప్రజ్వల్, రావు రమేష్, సత్య, బ్రహ్మాజీ, ఉదయ్‌బీర్ సంధు, వెన్నెల కిషోర్, రఘుబాబు తదితరులు.

సాంకేతిక బృందం:

రచన -- దర్శకత్వం: త్రివిక్రమ్ శ్రీనివాస్
సంగీతం: తమన్ ఎస్
ఛాయాగ్రహణం: రవి కె. చంద్రన్
ఎడిటింగ్: నవీన్ నూలి
కళా దర్శకత్వం: ఏ.ఎస్. ప్రకాశ్
ఫైట్స్: కెవిన్ కుమార్
నిర్మాత: ఎస్. రాధాకృష్ణ (చినబాబు)
సమర్పణ: శ్రీమతి మమత
బ్యానర్: హారిక అండ్ హాసిని క్రియేషన్స్
విడుదల తేదీ: అక్టోబర్ 30, 2026

‘డియర్ ఆస్ట్రోనాట్’ గొప్ప సినిమాగా నిలుస్తుంది - సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల

జన తెలంగాణ సినిమా

యువన్‌కృష్ణ ఎంటర్‌టైన్‌మెంట్స్, మనస్విని భాగ్యరాజ సమర్పణలో కార్తీక్ భాగ్యరాజ రచన, దర్శకత్వంలో రూపొందిన చిత్రం ‘డియర్ ఆస్ట్రోనాట్’. ఈ చిత్రంలో సౌమిత్, శ్రేయసి సేన్, కమల్ కామరాజు, గీతా భాస్కర్, చైత్ర ముఖ్య పాత్రలను పోషించారు. ఈ మూవీని నవంబర్ 20న విడుదల చేయనున్నారు. ఈ క్రమంలో గురువారం నాడు సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈ క్రమంలో నిర్వహించిన సాంగ్ లాంచ్ ఈవెంట్‌కి సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో..

శేఖర్ కమ్ముల మాట్లాడుతూ .. “ఆస్ట్రోనాట్ అవ్వాలనే కోరిక ఉండటం, ఆ కోరిక చుట్టూ కథను తీయడం బాగుంది. ఈ అమ్మాయి కూడా చక్కగా నటించింది. ఇది చాలా మంచి ప్రయోగం. ఎవరైనా సరే ఎంత పెద్ద కలలైనా కనొచ్చు, వాటిని సాకారం చేసుకోవచ్చు అనే గొప్ప సందేశాన్ని ఇచ్చేలా సినిమాని రూపొందించారు. టెక్నిక్‌ల్లీ ఈ చిత్రం ఎంతో క్వాలిటీగా ఉందనిపిస్తోంది. ఇదొక గొప్ప సినిమాగా నిలుస్తుంది. ఈ మూవీ నవంబర్ 20న రిలీజ్ కాబోతోంది. అందరూ తప్పకుండా చూడండి’ అని అన్నారు.

కమల్ కామరాజ్ మాట్లాడుతూ .. “డియర్ ఆస్ట్రోనాట్’ లాంటి చిత్రాన్ని తెర మీదకు తీసుకు రావడమే గొప్ప సాహసం. కథకు ప్రాధాన్యమున్న చిత్రమిది. ఓ అమ్మాయి, వారి భావోద్వేగాలను చూపించే సినిమా. కలలు కంటే సాకారం అవుతాయా? లేదా? అన్నది మనకు తెలీదు. కానీ పెద్ద కలలు కనాలి, వాటిని సాకారం చేసుకోవాలని చెప్పే గొప్ప సందేశంతో ఈ మూవీని తీశారు. అందరికీ స్ఫూర్తినిచ్చే చిత్రం. కథ విన్నప్పుడే అందరికీ ఈ సినిమా నచ్చుతుందని అనుకున్నాను’ అని అన్నారు.

నటి శరణ్య ప్రదీప్ మాట్లాడుతూ .. ‘శేఖర్ కమ్ముల గారి వల్లే నేను ఈ స్థాయిలో ఉన్నాను. భాగ్యరాజా గారు నన్ను నమ్మి ఈ అవకాశాన్ని ఇచ్చారు. సౌమిత్ గారు అద్భుతంగా నటించారు. ఆకాశ్, అంజలికి ఆల్ ది బెస్ట్. నవంబర్ 20న ఈ చిత్రం రాబోతోంది. ఇందులో అన్ని రకాల అంశాలుంటాయి. అందరూ చూడండి’ అని అన్నారు.

శ్రేయసి సేన్ మాట్లాడుతూ .. “డియర్ ఆస్ట్రోనాట్’ చిత్రంలో అందమైన ప్రేమ కథ ఉంటుంది. అందరినీ ఆకట్టుకునేలా ఈ సినిమా ఉంటుంది. అందరినీ ఇన్ స్పైర్ చేసేలా మూవీ ఉంటుంది. నాకు ఈ అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్’ అని అన్నారు.

సౌమిత్ మాట్లాడుతూ .. “డియర్ ఆస్ట్రోనాట్’ చిత్రంలో అన్ని రకాల ఎమోషన్స్ ఉంటాయి. అందరికీ కనెక్ట్ అవుతుంది. ప్రేక్షకులు అందరి పాత్రలతో ప్రయాణం చేస్తారు. మా సినిమా కచ్చితంగా హిట్ అవుతుంది. ఆ విజయంలో మార్తాండ్ గారికి కూడా షేర్ ఉంటుంది. మాకు ఈ అవకాశం ఇచ్చిన కార్తీక్ గారికి థాంక్స్’ అని అన్నారు.

గీతా భాస్కర్ మాట్లాడుతూ .. “డియర్ ఆస్ట్రోనాట్’ అందరినీ ఆలోచింపజేస్తుంది. ఇంత గొప్ప సినిమాని తీసినందుకు కార్తీక్‌కి థాంక్స్. శేఖర్ కమ్ముల గారి వల్లే నాకు ఐడెంటిటీ వచ్చింది. ఈ సినిమా అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. అందరూ చూడండి’ అని అన్నారు.

లిరిసిస్ట్ గద్దం వీరు మాట్లాడుతూ .. “డియర్ ఆస్ట్రోనాట్’ చిత్రంలో



నేను రెండు పాటలు రాశాను. ఈ సినిమా ప్రమోషన్స్ కోసం వచ్చిన శేఖర్ కమ్ముల గారికి థాంక్స్. నాకు ఈ అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్’ అని అన్నారు.

ఎడిటర్ మార్తాండ్ కె వెంకటేష్ మాట్లాడుతూ .. ‘శేఖర్ కమ్ముల, ఇంద్రగంటి గారి స్టైల్లో ఈ సినిమా ఉంటుంది. నాకు నచ్చి ఈ చిత్రం చేశాను. అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను’ అని అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ కార్తిక్ మాట్లాడుతూ .. “‘డియర్ ఆస్ట్రోనాట్’ మూవీని ఆల్రెడీ చూశాను. కార్తీక్ నాకు మంచి స్నేహితుడు. ఈ సినిమా కోసం అతను ప్రాణం పెట్టాడు. ఈ మూవీ అందరికీ కనెక్ట్ అవుతుంది’ అని అన్నారు.

కృష్ణవేణి మాట్లాడుతూ .. “కార్తీక్ భాగ్యరాజ్ గారు, ఎడిటర్ మార్తాండ్ గారి వల్లే ఈ సినిమాకి ప్రాణం పోశారు. కమల్ గారు, గీతా భాస్కర్ గారు, ఆకాష్, అంజలి అద్భుతంగా నటించారు’ అని అన్నారు.

కెమెరామెన్ మాట్లాడుతూ .. “డియర్ ఆస్ట్రోనాట్’లో అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. పెద్ద కలలు కనండి, వాటిని సాకారం చేసుకోండి అనే గొప్ప సందేశాన్ని ఇచ్చే చిత్రం’ అని అన్నారు.

ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ మేఘన మాట్లాడుతూ .. “డియర్ ఆస్ట్రోనాట్’ సినిమాకి ఎడిటర్ గారు మార్తాండ్ అని చెప్పడంతో అంతా షాక్ అయ్యేవారు. ఆయన వల్లే ఈ మూవీకి ఇంత మంచి పేరు వచ్చింది. నాకు ఈ అవకాశం ఇచ్చిన కార్తీక్ గారికి థాంక్స్’ అని అన్నారు.

నటీనటులు : సౌమిత్, శ్రేయసి సేన్, కమల్ కామరాజు, గీతా భాస్కర్, చైత్ర, గౌతమ్ వాసుదేవ్ మీనన్ తదితరులు

టెక్నికల్ టీం

బ్యానర్స్ : యువన్‌కృష్ణ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఉ మనస్విని భాగ్యరాజా
రచన ఉ దర్శకత్వం: కార్తీక్ భాగ్యరాజా
మ్యూజిక్ : కార్తీక్ బి కొడకండ్ల
ఎడిటర్ : మార్తాండ్ కె వెంకటేష్
పీఆర్వో : టి పవన్ కుమార్
డిజిటల్ మార్కెటింగ్ : సినీ డిజిటల్స్ (వంశీ కృష్ణ)

సింగర్ ఎం.ఎం. శ్రీలేఖ చేతుల మీదగా “యద్భావం తద్భవతి” చిత్రం నుండి ‘జినక్ చిక’ పాట విడుదల

జన తెలంగాణ సినిమా

రమేష్ జక్కుల దర్శకత్వంలో ప్రసన్న లక్ష్మి భూమిరెడ్డి నిర్మాతగా ప్రసన్న భూమి ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం యద్భావం తద్భవతి. వరుణ్ సందేశ్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో ఇనయ సుల్తానా, రేణు శ్రీ హీరోయిన్స్ గా నటిస్తుండగా సుమన్, నాగ మహేష్, లోహిత్ కుమార్, ధనరాజ్, శ్వేత వర్మ, దయానంద్ రెడ్డి, శ్రీకాంత్ అయ్యంగర్ తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. శ్యామ్ సినిమాటోగ్రఫీ చేసిన ఈ చిత్రానికి మిహిరామ్ సంగీతం అందించగా ఈ చిత్ర పాటలను కే మ్యూజిక్ ద్వారా చిత్ర దండం విడుదల చేస్తుంది. విడుదలకు సిద్ధమవుతున్న ఈ చిత్రం నుండి ‘జినక్ చిక’ అంటూ సాగే పాటను ప్రముఖ సింగర్ ఎం.ఎం. శ్రీలేఖ గారి చేతుల మీదగా విడుదల చేయడం జరిగింది. బట్టు విజయ్ కుమార్ రాసిన ఈ పాటను రాహుల్ సిప్లిగంజ్ పాడగా జేడీ మాస్టర్ కొడుకు చేసారు.

ఈ సందర్భంగా సింగర్ ఎం.ఎం. శ్రీలేఖ గారు మాట్లాడుతూ... “అందరికీ నమస్కారం. ఈరోజు నేను “యద్భావం తద్భవతి” చిత్రం నుండి ‘జినక్ చిక’ పాటను విడుదల చేయడం జరిగింది. రాహుల్ సిప్లిగంజ్ పాడిన ఈ పాట పెప్పిగా, మాస్ వెబ్ తో పండగలకు పెళ్ళిలలో, ఫంక్షన్స్ లో అలాగే కాలేజ్ ఫంక్షన్స్ లో ఎంజాయ్ చేసే విధంగా చాలా బావుంది. రాహుల్ సిప్లిగంజ్ పాడిన పాటలు పై ఓల్టేజ్ లో ఉంటాయనే సంగతి అందరికీ తెలిసిందే, ఈ పాట కూడా అలాగే ఉంది. మోస్ట్ ఎనర్జిటిక్ హీరో వరుణ్ సందేశ్ నటిస్తున్న ఈ చిత్రానికి రమేష్ జక్కుల దర్శకత్వం వహిస్తుండగా ప్రసన్న లక్ష్మి భూమిరెడ్డి నిర్మిస్తున్నారు. వారికి, అలాగే ఈ చిత్ర బృందం అందరికీ ఈ సినిమా ద్వారా మంచి విజయం వచ్చి నిర్మాతకు కాసుల వర్షం కురవాలని కోరుకుంటున్నాను. ఈ సినిమా నుండి రానున్న అన్ని పాటలు ఇలాగే అద్భుతంగా ఉంటాయని ఆశిస్తున్నాను. త్వరలో ఈ చిత్రం థియేటర్లో విడుదలకు సిద్ధమవుతోంది. ప్రేక్షకులంతా ఈ సినిమాను ఆదరించాలని కోరుకుంటున్నాను” అన్నారు.



నటీనటులు :

వరుణ్ సందేశ్, ఇనయ సుల్తానా, రేణు శ్రీ, సుమన్, నాగ మహేష్, లోహిత్ కుమార్, ధనరాజ్, శ్వేత వర్మ, దయానంద్ రెడ్డి, శ్రీకాంత్ అయ్యంగర్ తదితరులు.

సాంకేతిక బృందం :

బ్యానర్ : ప్రసన్న భూమి ఎంటర్టైన్మెంట్
దర్శకత్వం : రమేష్ జక్కుల
నిర్మాత : ప్రసన్న లక్ష్మి భూమిరెడ్డి
సినిమాటోగ్రఫీ : శ్యామ్
సంగీతం : మిహిరామ్
మ్యూజిక్ పార్ట్నర్ : కే మ్యూజిక్ తెలుగు
పిఆర్ఓ : మధు విఆర్

హీరో సుమన్ కు 2026 ‘కత్తి కాంతారావు జాతీయ పురస్కారం’

జన తెలంగాణ సినిమా



తెలుగు ఫిలిం టెలివిజన్ వెల్ఫేర్ పోరం ‘మరియు భారత్ కల్చరల్ అకాడమీ సంయుక్తంగా, ప్రతి సంవత్సరం కళా పుపూర్ణ కత్తి కాంతారావు జన్మదినోత్సవాన్ని పునస్కరించుకుని గత 24 సంవత్సరాలుగా పలువురు సినీ ప్రముఖులను సన్మానిస్తూ కత్తి కాంతారావు పేరున జాతీయ పురస్కారాలను అందిస్తున్నది. కాగ 2026 జాతీయ పురస్కారానికి గాను ఎంపికయిన నటుడు హీరో సుమన్ గారు... సుమారు 300కు పైగా తెలుగు ..తమిళ, మళయాళ, కన్నడ చిత్రాలలో నటించి, పౌరాణిక పాత్రలైన శ్రీవేంకటేశ్వర స్వామిగా.. శ్రీ రాముడిగా ...శ్రీకృష్ణుడిగా, యంగ్ అండ్ డైనమిక్ పోలీస్ ఆఫీసర్ గా, యాక్షన్ చిత్రాల హీరోగా, కరాటే యోధుడు అయిన సుమన్ అనేక పాత్రలలో నటించి ప్రేక్షకుల హృదయాలలో గొప్ప స్థానం సంపాదించుకున్న నటుడు సుమన్ కు ‘కత్తి కాంతారావు జాతీయ పురస్కారం’ తో సత్కరించాలని తెలుగు ఫిలిం టెలివిజన్ వెల్ఫేర్ పోరం మరియు భారత్ కల్చరల్ అకాడమీ గౌరవ సభ్యులు తీర్మానించారు. ఈ అవార్డ్ ను హైదరాబాద్ లో కాంతారావు పుట్టిన రోజైన నవంబర్ 16వ తేదీన ప్రధానం చేయనున్నట్టు అవార్డు కమిటి చైర్మెన్ ఖ.ఎ.రమణా చారి..(xూూ) కో చైర్మన్స్ సి.పార్థసారథి. xూూ(ూ) నాగబాల డి. సురేష్ కుమార్ లు ఒక ప్రకటనలోతెలియ జేసారు.

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775